بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 8

సంచిక : 24

వార్షిక చందా 600/-రూ॥

15 జూన్ 2023 క్రీ, శ. 25 జుల్ ఖాయిదా 1444 హి,ఖ. 15 ఎహ్సాన్ 1402 హి, శ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاعۡلَمُوۡۤا اَنَّمَاۤ اَمۡوَالُکُمۡ

وَاَوۡلَادُکُمۡ فِتۡنَۃٌ ۙ

وَّاَنَّ اللّٰہَ عِنۡدَہٗۤ اَجۡرٌ عَظِیۡمٌ

అనువాదం: మీ ధనరాశులు, మీ సంతానము కేవలం ఒక పరీక్ష మాత్రమే. అల్లాహ్ వద్ద ఒక గొప్ప ప్రతిఫలమున్నదని తెలుసుకొనుడు.

(అన్ఫాల్ : 29).

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ

وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**ఇందులో పేర్కొనబడిన విషయాలు పూర్తిగా స్వచ్ఛమైనవి. చేయబడిన వాగ్దానాలు ఆధారాలతో, తేజస్సుతో నిండియున్నాయి.**

### హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

" ప్రతి వస్తువుకు నాలుగు ఉద్దేశాలుంటాయి. " అనగా నాలుగు కారణాలు, అవసరాలు ఉంటాయి. "ఆ నాలుగు ఉద్దేశాలు ఇలా గలవు. " ఆ నాలుగు ఉద్దేశాలు ఏమిటి? అనగా "కర్త ఉద్దేశం. " అనగా దానిని చేయువారు ఎవరు?. ఎందుకు చేస్తున్నాడు?. "బాహ్యవిశిష్టతలు " అలా బహిరంగముగా, ఆచరణాత్మకముగా చేయడానికి గలకారణాలేమిటి?. " ప్రాపంచిక ప్రయోజనం." దాని వలన ప్రపంచానికి ఎలాంటి ప్రయోజనం చేకూరుతుంది. "ముఖ్యోద్దేశం" ఆ పని చేయడానికి గల అసలు కారణం ఏమిటి?. వీటి అన్నింటినికి తగిన ప్రాథమికత మరియు సామాజికత ఏమిటి?. " ఇక్కడ ఖుర్ఆన్ షరీఫ్ యొక్క నాలుగు ఉద్దేశాలను తెల్పడం జరిగింది. " మరల ఇలా తెలిపారు. " ఈ గ్రంథాన్ని అవతరింపజేస్తున్నది ఎవరు? అని చూసినచో అందుకు సమాధానంగా అలీఫ్ లామ్ మీమ్ అని తెలుస్తుంది. అనగా నా దృష్టిలో అలీఫ్ లామ్ మీమ్ యొక్క అర్థం నేను అల్లాహ్ను సర్వజ్ఞుడను. అనగా నేను అల్లాహ్ను అందరి కంటే ఎక్కువ జ్ఞానాన్ని కల్గియున్నవాడిని. " అనగా మానవ జన్మయొక్క ముఖ్యోద్ధేశం ఏమిటి? అనే విషయాన్ని అల్లాహ్కు బాగా తెలుసును. " ప్రాపంచిక ప్రయోజనంను చూసినచో జాలికల్ కితాబు అని గలదు. అనగా ఈ గ్రంథము సర్వజ్ఞుడైన అల్లాహ్ వైపు నుండి అవతరించినది అని అర్థం." కావున దీనిని అనుసరించి దీనినుండి చాలా ప్రయోజనాలను పొందవచ్చును. " ఇక బాహ్య విశిష్టతలను చూసినచో లా రయిబా ఫీహి అని గలదు. అనగా ఈ గ్రంథము యొక్క విశిష్టత, ప్రత్యేకత ఏమటనగా ఇందులో ఎలాంటి సంశయము లేదు. " అనగా ఇది ఎంతో సుందరమైన బోధనలను కల్గియున్నది. ఈ బోధనలకు సాటియే లేదు. "ఇందులో పేర్కొనబడిన విషయాలు పూర్తిగా స్వచ్ఛమైనవి. చేయబడిన వాగ్దానాలు ఆధారాలతో, తేజస్సుతో నిండియున్నాయి. " ఇకఈ గ్రంథము యొక్క ముఖ్యోద్దేశమును చూసినచో హుదన్ లిల్ ముత్తఖీన్ అని గలదు. అనగా ఈ గ్రంథాన్ని అవతరించుటకు గల ముఖ్యకారణమేమనగా, ఈ గ్రంథము ద్వారా ధర్మనిష్టాపరులకు మార్గదర్శకం చేయడం జరుగుతుంది. " (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 306-307)

నిరుపేదలు మరియు బాటసారులకు కూడ అల్లాహ్ తాలా మానవుని సంపదలో హక్కును కల్పించాడు. ఈ విషయాన్ని అల్లాహ్ తాలా మరొక చోట వఫీ అమ్వాలిహిం హఖ్ఖున్ ల్లిస్సాయిలి వల్ మహ్రూమి అని స్పష్టముగా తెలియజేశాడు.

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్హు బనీ ఇస్రాయిల్కు చెందిన 27వ సూక్తి వా ఆతిజల్ ఖుర్బా హఖ్ఖహు వల్ మిస్కీన వ బ్నస్సబీలి వలా తుబజ్జిర్ తబ్జీర అనగా సమీప బంధువులకు మరియు నిస్సహాయులకు మరియు బాటసారులకు (ప్రయాణికులకు) వారి హక్కును వారికి చెల్లించుము. ఎలాంటి పరిస్థితులలో కూడ వృధా ఖర్చులు చేయకుము.ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

ఈ సూక్తిలో తెల్పబడిన విషయమేమనగా, ప్రతి వ్యక్తి సంపదలో అతని బంధువులకు, పేదవారికి, బాటసారులకు కూడ హక్కు ఉంటుంది. బంధువులు ఒక వ్యక్తి సంపాధనలో ఏదో ఒక విధముగా సహాయకులుగా నిలుస్తారు. అందుకే వారి సంపదలో వారందరికి హక్కు ఉంటుంది ఉదా॥కు తల్లిదండ్రులు తన కుమారుడిని చదువించుతారు. ఫలితముగా అతడు ఒక ఉన్నతమైన స్థాయికి చేరుకుంటాడు. మిగిలిన సోదరులు విద్యను అభ్యసించలేక పోయినచో ఆ సోదరుల హక్కు కూడ ఉన్నత స్థాయికి చేరిన సోదరుని సంపాదనలో ఉంటుంది. ఎందుకనగా ఏ ధనముతో అతనిని చదువించడం జరిగిందో ఆ ధనములో మిగిలిన సోదరుల హక్కు కూడ ఉంటుంది.

నిరుపేదలు మరియు బాటసారులకు కూడ అల్లాహ్ తాలా మానవుని సంపదలో హక్కును కల్పించాడు. ఈ విషయాన్ని మరొక చోట ఇలా స్పష్టముగా తెలియజేశాడు. వఫీ అమ్వాలిహిం హఖ్ఖున్ ల్లిస్సాయిలి వల్ మహ్రూమి (జారియాత్ :రుకూ1) మానవుని సంపదలో యాచకుల వంటి వారి హక్కు కూడ ఉంటుంది. నిరుపేదలకు హక్కును కేటాయించడంలోని ఆంతర్యమేమనగా ప్రపంచంలో సంపన్నులు, పేదవారు మారుతూనే ఉంటారు. ఈ రోజు పేదవారిగా ఉన్నవారు రేపు ధనవంతులు కావచ్చును. నేడు ధనవంతులుగా ఉన్నవారు రేపు పేదవారు కావచ్చును. ఆ సమయంలో ధనవంతులు ఈ పేదవారికి ఏదో ఒక విధముగా సహాయం చేసి ఉంటారు. కావున ఈ కోణంలో ప్రపంచాన్ని చూసినచో ఏ ఒక్కరి ధనము వారి స్వంత కృషి వలన లభించినది కాదని తెలుస్తుంది. అందులో ఇతరులకు హక్కు కూడ ఉంటుంది. రెండవ ఆంతర్యమేమనగా ప్రపంచ సంపదను అల్లాహ్ తాలా మానవజాతి మొత్తానికి సమానంగా సృష్టించాడు.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొనిఇలా విన్నవించుకున్నాడు. ప్రజలలో నేను ఎవరితో ఎక్కువగా మంచిగా వ్యవహరించాలి? . అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మీ తల్లి అని తెలిపారు. ఆ తరువాత ఎవరు? అని ఆ వ్యక్తి మరల అడిగినాడు. హుజూర్ (స) మీ తల్లి అని మరల సమాధానం ఇచ్చారు. ఆ వ్యక్తి ఆ తరువాత ఎవరు? అని మరల అడిగాడు. అప్పుడు కూడ హుజూర్ (స) మీ తల్లి అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత అతడు నాలుగవ సారి ఎవరు? అని అడిగాడు అప్పుడు హుజూర్ (స) నీ తల్లి తరువాత నీ తండ్రితోనే నీవు ఎక్కువ మంచిగా వ్యవపరించాలి. ఆ తరువాత సమీప బంధువులు అని తెలిపారు.

హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అతని ముక్కు మట్టిలో కలియును గాకా! అతని ముక్కు మట్టిలో కలియును గాకా!. ( ఈ పదాలను హుజూర్ (స) గారు మూడు సార్లు పలికారు) అనగా ఆ వ్యక్తి దురదృష్ట వంతుడు, తప్పుచేయబడినవాడు. అప్పుడు ప్రజలు హుజూర్ ఆ వ్యక్తి ఎవరు? అని అడిగారు. అందుకు హుజూర్ (స) వృద్ధాప్యపు తల్లిదండ్రుల సేవ చేసి స్వర్గంను పొందని వ్యక్తి అని సమాధానం ఇచ్చారు.


ఈ సంచికలో ...........

1) 03 మార్చి 2023 నాటి జుమా ప్రసంగం ..........3 పేజిలో.

2) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశము ...... 2వ పేజిలో

3)అల్లాహ్ వైపు ఆహ్వానం.....10లో



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰهَ اِلَّا اللهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللهِ

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన అవతరణ ఉద్దేశ ఐదు విభాగాలను ప్రస్తావించిరి. వాటిలో ఒక విభాగము కరపత్రముల ప్రచురణ. అనగా ప్రచారము, నిదర్శనమును పూర్తి చేయుటకు కరపత్రముల ప్రచురణ.

ఒక చోట వారిట్లనిరి.

"నిదర్శనమును పూర్తి చేయుటకు వ్యితిరేకులు, తిరస్కృతుల ఆహ్వానములో నేడు నేను 40 కరపత్రములను ప్రచురించదలచితిని. తద్వారా నేను ఏ కార్యమునకై పంపబడినానో దానిని పూర్తి చేసినానని ఏకేశ్వరుడైన అల్లాహ్ ఆస్థానములో ప్రళయ దినమున చెప్పగలను". (అర్బయీన్ నం.1 - రూహానీ ఖజాయిన్ సంపుటి 17 పుట 343)

ఈ కొద్ది కరపత్రములే కాక లేక ఒక్క సారి మాత్రమే కాక గమనించినచో వారు తమ ప్రకటన కంటే ముందు నుండి మృతి చెందే వరకు అనన్య కరపత్రములు వారు ప్రచురించిరి. ఇవన్ని ధార్మిక ప్రపంచ ఒక నిధి. ముస్లిములు, క్రైస్తవులు, ఇతర మతస్థులను కూడ వినాశనము కాకుండా రక్షించవలెనని వారిలో ఒక చింత యుండెను. వారు ఒంటరిగానే ఈ పని చేసేవారు. ఇందుకు వారెంతో కష్టపడేవారు. వారి పెద్ద పెద్ద రచనలు కూడ యున్నవి. మానవ జాతి పట్ల ప్రేమానురాగ వ్యాకులత, ప్రపంచ సవరణ బాధ వారి చిన్న కరపత్రముల ద్వారా కూడ బహిర్గతమగును. ప్రపంచ సవరణ అను ఈ బాధను కొనసాగించుట వారి జమాఅత్ సభ్యుల కర్తవ్యము కూడ. కనుక ఇటువైపు కూడ శ్రద్ధ వహించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ బాధ, ఇందుకు వారి అసాధారణ కష్టము గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఒక చోట ఇట్లు తెలిపిరి.

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉదాహరణ మన ముందున్నది. అనారోగ్యముతో నున్నను దివారాత్రులు కష్టపడేవారు. కరపత్రము తర్వాత కరపత్రము ప్రచురించేవారు. వారి పనిని చూచి ప్రజలు ఆశ్చర్యపడేవారు. ఒక కరపత్రము ఇచ్చిన తర్వాత దాని ప్రభావాము అనగా ఆ కరపత్రము వలన ఏర్పడిన వ్యతిరేకత చల్లారక ముందే మరొక కరపత్రము ప్రచురించేవారు. ఈ సందర్భమున కరపత్రము జారీ చేయుట వలన ప్రజలలో దురభిప్రాయము ఏర్పడునని సభ్యులు అభిప్రాయపడేవారు. కాని వారు ఖాతరు చేయకుండా లోహమును వేడిలోనే మరల్చవచ్చునని అనేవారు. ఉత్సాహములో ఏ మాత్రం చల్లదనము వచ్చినా వెంటనే మరో కరపత్రము ప్రచురించేవారు. తద్వారా మరల వ్యతిరేక ఉత్సాహము ఉప్పొంగేది. వారు రాత్రింబవళ్లు ఇలాగే పని చేసిరి. ఇదే సఫలమునకు కారణము. ఈ కారణమును మనము అవలంభించినచో సఫలము కావచ్చును. వ్యతిరేకత తగ్గవలెనని ఆలోచించకూడదు". (అల్‌ఫజల్ దినపత్రిక ఖాదియాన్ దివి:9 నవంబర్ 1943 పుట 2 సంపుటి 31 నం.263)

వ్యతిరేకత ఎదురగుచుండగానే కరపత్రము కూడ ప్రచురించవలెను. అప్పుడే ప్రభావము ఏర్పడును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలమునే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ప్రస్తావించుచు ఇట్లనిరి. "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో ప్రచారము కరపత్రముల ద్వారా జరిగేది. ఆ కరపత్రములు రెండు, నాలుగు పుటలలో యుండెడివి. వాటి వలన దేశములో విప్లవము ఏర్పడేది. అధికముగా వాటిని ప్రచురించేవారు. ఆ కాలములో అధికమనగా ఒకటి రెండు వేల సంఖ్యని భావించేవారు. కొన్ని సార్లు పది పది వేల సంఖ్యలో కూడ కరపత్రములు ప్రచురించబడేవి. కానిప్పుడు మన జమాఅత్ ఇరవై రెట్లు అధికముగా గలదు. ఇప్పుడు కరపత్రముల ప్రచారమనగా యాభై యాభై వేలు లేదా లక్ష లక్ష సంఖ్యలో కరపత్రములు ప్రచురించవలెను. అప్పుడు కరపత్రములు ఎలా మన వైపు ప్రజలను ఆకర్షించునో చూడుము. గతములో కరపత్రములు 12 సార్లు ప్రచురించబడినచో ఇప్పుడు సంవత్సరములో రెండు మూడు సార్లు చేసినను రెండు లేదా నాలుగు పుటలకు పరిమితం చేసినను అవి ఒక్కొక్క లక్ష లేదా రెండు రెండు లక్షల సంఖ్యలో ప్రచురితమైనచో అవి ఏ విధముగా విప్లవము సృష్టించునో తెలియును".

(ఖుత్బాతె మహ్‌మూద్ సంపుటి 33 పుట 5,6 అల్‌ఫజల్ 11 జనవరి 1952)

మూడు, నాలుగు సంవత్సరముల క్రితము ఒకటి రెండు పుటలతో కూడిన కరపత్రములు సిద్ధము చేసి ప్రచారము చేయవలెనని నేను జమాఅతులకు సూచించితిని. లక్షల సంఖ్యలో చేయవలెనని ఇందుకు టార్గెట్ కూడ విధించి యుంటిని. తద్వారా ఇస్లాం అందమైన బోధన కూడ ప్రపంచమునకు తెలియును. ఇస్లాం వాస్తవికత ప్రపంచమునకు తెలియవలెను. ఈ కాలములో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపి ఇస్లాం పునరుజ్జీమునకు సంకల్పించి, నిజమైన బోధనను జారీ చేసినాడని ప్రపంచమునకు సందేశము అందవలెను. తన దాసులను షైతాన్ నుండి రక్షించుటకు ఇప్పటికి అల్లాహ్ తాలా తన అవతారులను పంపునని ప్రపంచమునకు తెలియవలెను. ఈ విధముగా పని చేసిన జమాఅతులలో చాలా మట్టుకు అల్లాహ్ తాలా కృపానుసారము గొప్ప అనుకూల ఫలితములు వెలువడినవి. స్పేన్‌లో జామిఅ విద్యార్థులను నేను పంపియుంటిని. వారక్కడ చాలా పని చేసినారు. సుమారు మూడు లక్షల వరకు వివిధ కరపత్రములు పంచి పెట్టిరి. ఇదే విధముగా ఇప్పుడు జామిఅ కెనడా విద్యార్థులు స్పేనిష్ దేశములలో, మెక్సికోకు వెళ్లి ఈ కరపత్రములను పంచి పెట్టిరి. అల్లాహ్ కృపానుసారము దీని వలన ప్రచార మైదానములో విశాల మార్గములు తెరుచుకొన్నవి. బైఅత్‌లు కూడ అయినవి.

కనుక ఇందు కొరకు ఒక కరపత్రము తర్వాత మరొకటి ప్రచురించవలెను. పెద్ద పెద్ద పుస్తకములు పంచి పెట్టే బదులు వీటిని పంచిపెట్టవలెను.

కరపత్రముల ప్రచురణ ఏ విధముగా యుండవలెనో తమ అభిప్రాయమును తెలుపుచు ఒక చోట మాట వరుసలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి. తాము స్వయముగా కరపత్రములు ప్రచురించుతామని కొందరు కోరెదరు. ఆ కాలములో కూడ కోరేవారు. ఇప్పుడు అంత సంఖ్యలో చేయకున్నను కొందరైనా తమ వైపున ప్రచురించవలెనని కోరుదురు. దీని గురించి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు ఇట్లనిరి.

"ఈ కరపత్రములను కేంద్రము నుండి ప్రచురించి, వాటిని పంచిపెట్టవలెను. వాటి ప్రచురణను పెంచవలెను. స్వంతముగా కరపత్రములను ముద్రించడంతో నా పేరు కూడ రావలెనని స్వయం ప్రసన్నత కలుగును. ఇది ఎంత ఘోర వ్యాధి అనగా దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. (అనగా కొందరికి స్వయం ప్రసన్నత లేదా తమ అభిప్రాయమును వ్యక్తపరచుట, తన ప్రొజెక్షన్ ను కొందరు కోరుదురు. దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సంఘటనను ప్రస్తావించేవారు. ఒక స్త్రీ యుండెను. ఆమె ఒక ఉంగురము చేయించుకొనెను. కాని ఒక్క మహిళ కూడ దానిని పొగడలేదు. ఒక రోజు ఆమె తన ఇంటికి నిప్పు పెట్టెను. ప్రజలు గుమికూడినప్పుడు ఈ ఒక్క ఉంగురము తప్ప ఏమి మిగల లేదని అనెను. దీనిని ఎప్పుడు చేయించితివని ఒకరు ప్రశ్నించెను. ఈ ప్రశ్న ఇంతకు ముందు ఎవరైనా అగిడియుంటే నా ఇల్లు కాలిపోయేది కాదని ఆ స్త్రీ అనెను. వాస్తవానికి పేరు ప్రతిష్టలు పొందు కోరిక ఎటువంటిదనగా అది ఎవరికి తగులునో అతన్ని కాల్చి బూడిద చేయును. కాని ఆ వ్యక్తికి తెలియనే తెలియదు".(అహెమ్ ఔర్ జరూరి ఉమూర్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 340)

ఇది కరపత్రము వరకు పరిమితం కాదు. ఇతర విషయములలో కూడ స్వయం ప్రసన్నత, పేరు ప్రతిష్టల విషయము మెదడులో కలిగినప్పుడు మానవుడు దానికి కృషి చేసినచో దానితో ఎలాంటి లాభము కలుగక నష్టములు అధికమగును. ఇప్పుడు ప్రచార మైదానములో అల్లాహ్ తాలా కృపానుసారము ఎంత విశాలత ఏర్పడినదనగా ఎవరైనా వ్యక్తిగతంగా కరపత్రము ప్రచురించినా అది చాలా తక్కువే అగును. కాని తమ పరిధిలోనే స్వయం ప్రసన్నత కొద్ది గొప్ప బహిర్గతమగును. కాని సదుద్దేశముతో చేయబడినచో, అందరు కేవలం స్వయం ప్రసన్నత కొరకు చేయుచున్నారని కాదు. కొందరు సదుద్దేశులు కూడ యుందురు. ఎవరైనా స్వయముగా ముద్రించుచున్నా, వారి దృష్టిలో అది మంచిదైనచో దానిని విశాలముగా చేయవలెను, వ్యాపింపజేయవలెను. ఎవరి హృదయములోనైనా మంచి ఆలోచన కలిగినచో, దానితో కరపత్రము సిద్ధము కాదలచినచో అకర్షితముగా యున్నచో, ప్రజల దృష్టిని అకర్షించే విధముగా యున్నచో, వ్యాసము కూడ మంచిగా యున్నచో దానిని జమాఅత్ వ్యవస్థకు అందించవలెను. అది లాభదాయకమైనచో దానిని జమాఅత్ వ్యవస్థ ముద్రించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, అనుచరుల గురించి గల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్హు తెలిపిన పలు సంఘటనలను ఇప్పుడు నేను ప్రస్తావింతును.

ఒక చోట వారిట్లనిరి. "అఫ్ఘానిస్తాన్ అమరులపై రాళ్లు పడుచున్నప్పుడు వారు ఆందోళన చెందలేదు. స్థిరత్వము, ధైర్యముతో వాటిని స్వీకరించేవారు. విపరీతముగా వారిపై రాళ్లు పడినప్పుడు సాహిబ్జాదహ్ అబ్దుల్లతీఫ్ షహీద్, నీమతుల్లాహ్ ఖాన్ గారు ఇతర అమరులు ఇట్లనిరి. (9లో....)

# జుమా ప్రసంగము

ఖుర్ఆన్ కరీం మనకు విజ్ఞానవంతమైన ఖజానాను అందిస్తుంది. నిజానికి చూసినచో అల్లాహ్ తాలా తో మానవునికి అనుబంధాన్ని ఏర్పర్చునది కూడ ఖుర్ఆన్‌యే. ఖుర్ఆన్ లేకుండా అల్లాహ్ తాలాను పొందుటకు, అతని అనుగ్రహాలను అనుభవించుటకు మరెలాంటి మార్గం లేదు.

ఒకవేళ మనం మన ప్రాపంచిక జీవితాన్ని చక్కదిద్దుకోదలచినచోఈ విషయాలను తప్పకుండా గుర్తుంచుకోవాలి. ఖుర్ఆన్ కరీం ద్వారనే అది సాధ్యమనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఆయా విజ్ఞానమును అర్థం చేసుకోవడానికి కూడ అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించబడిన మరియు నిర్ణయించ బడిన ఒక మార్గదర్శకుని అవసరం కూడ చాలా ఉన్నది.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలమును ఇస్లాం యొక్క నాయకత్వపు కాలముగా చెప్పుకోవచ్చును. కావున ఆ కాలమును ఒక విశాల దృక్పథంతో చూసినచో ఆ కాలపు విశ్వాసులను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పించిన బోధనలు ఏ విధముగా అథమ స్థానము నుండి అగ్రస్థానమునకు చేరవేయుటకు దోహదపడ్డాయో మనకు స్పష్టముగా తెలుస్తుంది. ఎందుకనగా విశ్వాసులు వారి ఆరంభకాలంలో ఆటవిక జాతులవలే ఉంటూ, రాబంధువుల వలే జీవితాన్ని జీవించేవారు. అంతేగాకా మానవత్వపు ఆనవాళ్ళులేని దుష్కార్యములలో, దుర్మార్గములలో తలమునకలైపోయారు. దుష్కార్యములకు పాల్పడుచున్నాము అనే భావనలే లేని స్థితిలో ఉండేవారు. అనగా మంచి, చెడుల వ్యత్యాసములను కూడగుర్తించు జీవం లేకుండెను.

ఖుర్ఆన్ కరీంను అల్లాహ్ తాలా యొక్క పవిత్రమైన గ్రంథముగా భావించి, దానికి అనుగుణముగా కూడ నడుచుకొను స్థితి ఏర్పడవలెను. అప్పుడే మన విశ్వాసం పటిష్ఠమవుతుంది. అప్పుడు ఆ విశ్వాసం మనలను అల్లాహ్‌తో కలుపుతుంది. ఏ గాలివాన, ఏ తూఫాన్, ఏ వ్యతిరేకత మనలను మన విశ్వాసం నుండి కదిలించదు. ఇది మానవుని ప్రత్యేకత. అట్టి మానవునిపై ఎల్లప్పుడు అల్లాహ్ తాలా యొక్క వాక్యముల తేజస్సు కురుస్తుంది. దానిని అర్థం చేసుకోవడానికి అతడు ప్రయత్నిస్తాడు.

కాని ఏ కాలంలోనైతే మానవ పరిశోధనల పరంపర ప్రగతిని సాధించినదో, మానవ జాతి రకరకాల తప్పిదాలకు గురైనప్పుడు అతి వివేకవంతమైన బోధనల అవసరం ఏర్పడింది. ప్రత్యేకించి ప్రపంచంలో అంధాకారం వ్యాపించింది. మానవ ఆలోచనలు రకరకాల విద్యా, విజ్ఞాన తప్పిదాలలో మసకబారిపోయాయి. అప్పుడు ఒక అత్యున్నతమైన, పరిపూర్ణమైన బోధనల అవసరం ఏర్పడింది. అవి ఖుర్ఆన్ బోధనలే. కాని ప్రారంభకాలంలో ఇలాంటి పరిపూర్ణ బోధనల అవసరమే లేకుండెను.

యా అయ్యుహన్నాసు ఇన్నీ రసూలుల్లాహి ఇలైకుం జమీఅన్ (ఆరాఫ్: 159) అనగా సమస్త ప్రజానికంతో ఇట్లనుము. నేను మీ అందరి కోసం ఒక సందేశహరుడిగా అవతరించాను. మరల ఇలా తెలిపాడు. వమా అర్సల్‌నాక ఇల్లా రహ్మతన్ లిల్ ఆలమీన్ (అన్బియా: 108) అనగా నేను సకల సామ్రాజ్య ప్రజలందరి కోసం నిన్ను ఒక కరుణా మయుడిగా అవతరింపజేశాను. మరల ఇలా తెలిపాడు. లి యకూన లిల్ ఆలమీన నజీర (అల్ ఫుర్ఖాన్: 2) అనగా నేను నిన్ను ప్రపంచ ప్రజలందరిని భయపెట్టువాడిగా అవతరింపజేశాను. కావున ఖుర్ఆన్ షరీఫ్ కంటే ముందు అవతరించిన ప్రపంచపు ఏ గ్రంథము కూడ ఇలాంటి ప్రకటన చేయలేదు అని మేము ఎలుగెత్తి చాటుతాము.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 03 మార్చి 2023, (03 అమాన్ 1402 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు మనకు అందించిన ఖుర్ఆన్ విజ్ఞానమును చూసుకున్నచో లేదా వారు తమ పుస్తకాలలో, ఉపదేశాలలో మనకు నచ్చజెప్పిన విజ్ఞానమును చూసినా మరియు అందుకు అనుగుణముగా నడిపింప జేయుటకు హుజూర్ (అ) ప్రయత్నించిన విధానములను గూర్చి గత శుక్రవారాలలో రెండు జుమా ప్రసంగాలను ఇవ్వడం జరిగింది.

ఖుర్ఆన్ కరీం మనకు విజ్ఞానవంతమైన ఖజానాను అందిస్తుంది. నిజానికి చూసినచో అల్లాహ్ తాలా తో మానవునికి అనుబంధాన్ని ఏర్పర్చునది కూడ ఖుర్ఆన్‌యే. ఖుర్ఆన్ లేకుండా అల్లాహ్ తాలాను పొందుటకు, అతని అనుగ్రహాలను అనుభవించుటకు మరెలాంటి మార్గం లేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ ఒక కవితా పంక్తిలో ఈ విధముగా తెలిపారు.

ఖుర్ఆన్ దైవానికి నిలువెత్తు నిదర్శనం, దైవగ్రంథం.

ఖుర్ఆన్ లేనిచో విజ్ఞానమనే వనం అసంపూర్ణము.

(నుస్రతుల్ హఖ్ఖ్, బరాహీనే అహ్మద్ భాగం 5, రుహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 12)

కావున ఈ చిట్కాను మనం ఎల్లప్పుడు మన ముందు ఉంచుకోవాలి. ఒకవేళ మనం అల్లాహ్ తాలా అనుగ్రహాన్ని, అతని ప్రీతిని పొందాలనుకున్నచో, ఒకవేళ మనం మన ప్రాపంచిక జీవితాన్ని చక్కదిద్దుకోదలచినచోఈ విషయాలను తప్పకుండా గుర్తుంచుకోవాలి. ఖుర్ఆన్ కరీం ద్వారనే అది సాధ్యమనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాని ఇక్కడ గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఆయా విజ్ఞానమును అర్థం చేసుకోవడానికి కూడ అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించబడిన మరియు నిర్ణయించ బడిన ఒక మార్గదర్శకుని అవసరం కూడ చాలా ఉన్నది. నేటి కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యదాసుడైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారే ఆ మార్గదర్శకుడు.

వారు (అ) వివిధ కోణాలలో ఎంతో పరిశీలనాత్మకముగా ఖుర్ఆన్‌ను గూర్చి విడమర్చి చెప్పారు. ఖుర్ఆన్ గొప్పతనాన్ని గూర్చి తెలియజేశారు. నేను ముందుగా తెల్పినట్లుగా గత రెండు జుమా ప్రసంగాలలో కొంత మేరకు వాటిని ప్రస్తావించాను. హుజూర్ అలైహిస్సలాం గారు బోధించినటు వంటి విజ్ఞాన, వివేకములతో కూడిన ఆ ఖజానాను మరియు ఖుర్ఆన్ బోధనలను అర్థం చేసుకొను ఈ పరంపర ఇంకా అంతం కాలేదు. ఈ అంశంను గూర్చి ఇంకా ప్రస్తావించవలసిన విషయాలు చాలా ఉన్నాయి. కావున నేడు కూడ ఆ పరంపరను కొనసాగిస్తూ ఖుర్ఆన్ కరీం యొక్క ప్రత్యేకత, స్థానము మరియు ప్రాధాన్యతలను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఉపదేశాలు, రచనలను ఆధారం చేసుకొని

మీ ముందు ప్రస్తావించుతాను.

వారు (అ) ఎంతో వివరముగా ఖుర్ఆన్ కరీం ప్రాధాన్యతను, స్థాయిని గూర్చి మనకు తెల్పడం జరిగింది. వాటి ద్వారనే మనం అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాన్ని పొందగలము మరియు ఖుర్ఆన్ బోధనలనకు అనుగుణముగా నడుచుకొను విధానాలను తెలుసుకోగలము.

కావున మనం చాలా శ్రద్ధతో ఈ విషయాలను వినుటకు, అర్థం చేసుకొనుటకు ప్రయత్నించాలి. అప్పుడే మనం మన జీవిత పరమార్థమును పొందినవారము అవుతాము.

ఖుర్ఆన్ దైవ గ్రంథం అనే విషయాన్ని తెలియజేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం లాలా భీమ్‌సేన్‌కు ఒక లేఖను ఈ విధముగా వ్రాసారు: “ కొన్ని రోజుల క్రితం జరిగిన సంఘటన ఏమిటనగా లేఖ్రాం అనే పేరుగల ఒక ఆర్యబ్రాహ్మణుడు ఖాదియాన్‌లో ఉన్న నా వద్దకు వచ్చాడు. ఆపై వేదాలు మాత్రమే దైవ గ్రంథాలు . ఖుర్ఆన్ షరీఫ్‌దైవ గ్రంథము కాదని పలికాడు. అందుకు నేను అతనితో ఇలా అన్నాను. వేదాలు దైవ గ్రంథాలు అని వాగ్దానం చేస్తున్నావు. కాని నేను వాటిని నేటి పరిస్థితుల దృష్ట్యా దైవ గ్రంథాలుగా భావించడం లేదు. ఎందుకనగా వాటిలో విగ్రహారాధనను గూర్చిన బోధనలు ఉన్నాయి. ” విగ్రహారాధనలను గూర్చి బోధనలు ఉన్న గ్రంథాలు ఏవిధముగా దైవ గ్రంథాలు అనబడుతాయి?. ఇవియే గాకుండా “ ఇంకా అనేక రకాలైన అపవిత్ర బోధనలు కూడ వాటిలో ఉన్నాయి. కాని నేను ఖుర్ఆన్ షరీఫ్‌ను దైవ గ్రంథముగా భావిస్తాను. ఎందుకనగా దానిలో ఎక్కడ కూడ విగ్రహారధనకు చెందిన బోధనలు లేవు. ఎలాంటి అశ్లీల, అపవిత్ర బోధనలు లేవు. పైగా ఖుర్ఆన్ షరీఫ్‌ను అనుసరించడం వలన సజీవ దేవుని ముఖ సందర్శనం కూడ జరుగుతుంది. మహత్యములు ప్రదర్శింపబడుతాయి. ”

(మక్తూబాతే అహ్మద్ (అ) సంపుటి 1, పుట 90)

కావున దైవ గ్రంథానికి ఉండవలసిన నిబంధన ఏమినటనగా ఆయా బోధనలు విగ్రహారాధనలకు దూరంగా ఉండాలి. ఆయా బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో అల్లాహ్ తాలా దర్శించబడాలి.

అల్లాహ్ తాలాను దర్శింపజేయుటలో ఖుర్ఆన్ కరీం ఏ విధముగా తన క్రియాశీలతను చాటుతుందనే విషయాన్ని మనం అనుచరుల (రజి) జీవితాలలో చూడవచ్చును. ఈ క్రమంలోనే “ ఖుర్ఆన్ కరీం బోధనలు అనుచరుల పై వాటి ప్రభవాలు” అనే శీర్షికను ప్రస్తావించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. “ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి కాలమును ఇస్లాం యొక్క నాయకత్వపు కాలముగా చెప్పుకోవచ్చును. కావున ఆ కాలమును ఒక విశాల దృక్పథంతో చూసినచో ఆ కాలపు విశ్వాసులను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పించిన బోధనలు ఏ విధముగా అథమ స్థానము నుండి అగ్రస్థానమునకు చేరవేయుటకు దోహదపడ్డాయో మనకు స్పష్టముగా తెలుస్తుంది. ఎందుకనగా విశ్వాసులు వారి ఆరంభకాలంలో ఆటవిక జాతులవలే ఉంటూ, రాబంధువుల వలే జీవితాన్ని జీవించేవారు. అంతేగాకా మానవత్వపు ఆనవాళ్ళులేని దుష్కార్యములలో, దుర్మార్గములలో తలమునకలైపోయారు. దుష్కార్యములకు పాల్పడుచున్నాము అనే భావనలే లేని స్థితిలో ఉండేవారు. అనగా మంచి, చెడుల వ్యత్యాసములను కూడగుర్తించు జీవం లేకుండెను. కాని ఖుర్ఆన్ బోధనలు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సాన్నిహిత్యం వారిపై చూపిన మొదటి ప్రభావమేమనగా తాము పవిత్రతను వీడి నగ్నత్వంలోకి వెళ్ళి దుష్కార్యములు, దుర్మార్గములకు పాల్పడుచున్నామనే విషయాన్ని వారు తెలుసుకున్నారు. అందుకే అల్లాహ్ తాలా వారి ప్రథమ స్థితిని గూర్చి ఉలాఇక కల్ అన్ఆమి బల్ హుం అజల్లు (ఆరాఫ్:180) అనగా వీరు జంతువుల వలే జీవించ సాగారు. మరొక విధముగా చెప్పదలచినచో అంతకంటే నీచముగా జీవిస్తున్నారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పావనమైన సాన్నిహిత్యం మరియు ఖుర్ఆనే మజీద్ యొక్క అచంచల ప్రభావం వలన తాము జంతువుల వలే జీవిస్తున్నామని, ఆ జీవితం కూడ చెడు కార్యక్రమాలలోనే మునిగి యున్నదని గ్రహించినవారు, పరిశుద్ధ ఆత్మతో శక్తిని పొంది సత్కార్యములు చేయడం ప్రారంభించారు. ఈ విషయాన్ని అల్లాహ్ తాలా వారి పక్షములో ఈ విధముగా తెల్పినాడు. వ అయ్యద హుం బి రూహిన్ మ్మిన్‌హు ( అల్ ముజాదలతు: 23) అనగా అల్లాహ్ తాలా ఒక పవిత్ర ఆత్మ ద్వారా వారికి సహాయంను అందించాడు. ఆ రహస్యమయ శక్తి విశ్వసించిన తరువాత మరియు కొంత కాలం సహనంను వహించిన తరువాత మానవునికి లభిస్తుంది. కావున ఆ ప్రజలు ఆ శక్తిని పొందిన తరువాత కేవలం తమ లోపాలను తెలుసుకొని బాధపడుతూ కూర్చొకుండా ఆ తప్పుల, పాపాముల దుర్వాసనను భరించలేక సత్కార్యముల వైపు అడుగులు వేశారు. అలా వారు సామర్థ్యపు అర్థ పరిపూర్ణతను అధిగమించారు. పైగా బలహీనతలకు భిన్నముగా సత్కార్యములు చేయు శక్తిని కూడ పెంపొందించుకున్నారు. ” కేవలం బలహీనతలను దూరం చేసుకోవడమే గాకుండా సత్కార్యములను ఆచరించడం మొదలు పెట్టారు. “ అలా వారు మధ్యస్థ స్థితికిచేరుకున్నారు. ఆ తరువాత పరిశుద్ధాత్మతో శక్తిని పొంది తమ పుణ్యకార్యముల ద్వారా షైతాన్‌పై ఆధిక్యతను సాధించుటకు పూర్తి స్థాయిలో ప్రయత్నించారు. ఆ క్రమంలో వారు అల్లాహ్‌ను ప్రీతి పాత్రుడిని చేయుటకు మానవ శక్తి సామర్థ్యములకు మించిన సాహసోపేతాలను చేశారు. అందుకై వారు దైవ మార్గంలో తమ ప్రాణాలకు దుమ్ము దూళికి ఉన్న ప్రాధానత్యతను కూడ ఇవ్వలేదు. చివరికి వారు స్వీకరించబడ్డారు. అల్లాహ్ వారి మనస్సులను పాపపు ఆలోచనల నుండి పూర్తిగా పరిశుభ్రపరిచి, సత్కార్యము, ప్రేమాభిమానాలతో నింపినాడు. ”

(చష్మయే మాఅరుఫత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 23, పుట 424-425)

ఇది వారిపై ఖుర్ఆన్ కరీం యొక్క ప్రభావం. వారు పాతళం నుండి లేచి ఆకాశంలో మెరుస్తున్న నక్షత్రాల వలే నిలిచారు. వీరిని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిలో ప్రతి ఒక్కరు మీ కొరకు ఒక మార్గదర్శకుడు అని తెలిపారు.

(అల్ మిష్కాతుల్ మసాబిహ్, సంపుటి 3, పుట 1696, కితాబుల్ మనాకిబ్, బాబ్ మనాఖిబు స్సహాబతు రజి హదీస్ 6009, ప్రచురణ మక్తబతుల్ ఇస్లామి బెహ్‌రూత్ 1979)

ఖుర్ఆన్ కరీం బోధనలను అనుసరించడం వలన మానవుడు అల్లాహ్ తాలా సుగుణాలకు ప్రతీకగా నిలుస్తాడు.

ఈ విషయాన్ని తెలియజేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా పేర్కొన్నారు. “ ఏ వ్యక్తి అయితే ఖుర్ఆన్ షరీఫ్ బోధనలను అనుసరిస్తూ స్వచ్ఛత, స్వాభిమానాలను ఉన్నత స్థాయిల వరకు చేర్చుతాడో అట్టి వ్యక్తి దేవుని సుగుణాలకు ప్రతీకగా నిలిచినవ్యక్తి అనబడును. కేవలం అనుసరించడం ఒక్కటే నిబంధన కాదు. ప్రేమాభిమానాలను, స్వచ్ఛతలను ఉన్నత స్థాయికి చేర్చడం కూడ ఒక నిబంధనయే. అనగా అతని ఆదేశాలను పరిపూర్ణ స్థాయిలో ఆచరించవలెను. అప్పుడే దేవునికి ప్రతీక అని చెప్పుకోవచ్చును.

మరల ఇలా తెలిపారు. ఈ శ్రేష్టమైన ఫలితాలన్నియు ఎంతో శక్తివంతమైన, ప్రాధాన్యత కల్గిన దైవ గ్రంథమైన ఖుర్ఆన్ షరీఫ్‌లో మనం చూడవచ్చును. అంతటి మహాధ్భుతమైన శక్తి, ప్రాధాన్యత ఇతర జాతుల దృష్టిలో దైవగ్రంథాలుగా పేరుగాంచిన మరే ఇతర దైవ గ్రంథాలలో లేదు. బహుశా అందుకు కారణం ఆయా గ్రంథాలు అతి పూరాతనమైనందున నేడు అవి మార్పులకు చేర్పులకు గురైనాయి. లేదా బహుశా ఆయా పదాలు అదే విధముగా పొందుపర్చబడినప్పటికి ఆయా పదాల అర్థాలను మార్చినట్లున్నారు. లేదా ఈ చివరి కాలంలో విభేధాలన్నింటిని దూరం చేసి ప్రపంచ ప్రజలందరిని కేవలం ఒకే గ్రంథమును అనుసరించువారిగా తీర్చిదిద్దుటకు ఆయా పూరతాన గ్రంథాలన్నింటి నుండి ఆయా శుభములను మాయం చేసి ఉండవచ్చును. అంతేగాని ఏ విధముగానైతే ఖుర్ఆన్ షరీఫ్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనురించడం వలన మానవులు దైవజనుల సమాజికంలో చేరబడినట్లుగా ఆయా గ్రంథాలను అనుసరించు వారికి ఈ ప్రాధాన్యత ఎందుకు లభించడం లేదు. ఈ కారణం చేతనే దైవ సామీప్యతను చేర్చుకూర్చునట్టి వాటి మహత్యములను ఆయా గ్రంథవాసులు తిరస్కరిస్తున్నారు. అంతేగాకుండా మహత్యములు, అద్భుతాలను చూసి నవ్వుకుంటున్నారు, హేళన చేస్తున్నారు. మహత్యములను స్వీకరించకపోవడమే గాకుండా వాటిని చూసి నవ్వుతుంటారు, అవహేళన చేస్తుంటారు. ఈ కారణం చేతనే నేడు ప్రజలు దేవునికిదూరంగా ఉంటున్నారు. మతం నుండి దూరంగా ఉంటున్నారు. మరల ఇలా తెలిపారు. కాని మేము వాటిని ఏ మాత్రం హేళన చేయము, వాటిని చూసి నవ్వుకోము. ఎవరిపై కూడ హేళన చేయము, ఎవరిని చులకన చేయము. కాని వారి దుర్భాగ్యమును చూసినచో తప్పకుండా ఏడ్పువస్తుంది.

వారి కోసం మా మనస్సులో సానుభూతి గలదు. అల్లాహ్ తాలా నుండి దూరంగా ఉంటూ, అతని సుగుణాలను అలవర్చుకోవడం మర్చిపోయి నూతన కాలానికి చెందిన వెలుగులకు తమ అప్పుడు వ్యవహారాల పేరుతో మరల జంతువుల వలే వ్యవహరిస్తున్నారు. నేటి ప్రాపంచిక ప్రజలలో ఇదే మనకు కనిపిస్తుంది.

మొత్తానికి తాము తెల్పుచున్న విషయాన్ని కొనసాగిస్తూ హుజూర్ (అ)

మరల ఇలా పేర్కొన్నారు. ఇక్కడ నేను పురాతన విషయాలను ప్రస్తావించడం లేదు. నాకు అనుభవం ఉన్నటు వంటి విషయాలనే ప్రస్తావించుతున్నాను. నేను ఖుర్షర్‌లో ఒక అద్భుత శక్తిని చూశాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనురించుటలో ఒక విచిత్రమైన మహత్యమును పొందాను. మరే ఇతర మతాలలో ఆ అద్భుతశక్తి, ఆ మహత్యము కనిపించదు. స్వచ్ఛతతో అనుసరించువారు వారి స్థాయిని దర్శించుకొను భాగ్యాన్ని పొందుతారు. అట్టి వ్యక్తికి అల్లాహ్ తాలా కేవలం మాటలతోనే కాకుండా తమ కార్యక్రమాల ద్వారా తానే దేవుడనని పైగా తానే భూమ్యాకాశములను సృష్టించానని ఆధారపూరితముగా దర్శనమిస్తాడు. అప్పుడు అట్టి వ్యక్తి విశ్వాసం సుదూరంలో ఉన్నటు వంటి నక్షత్రాల కంటే ఇంకా పైవరకు పెరిగిపోతుంది. ఈ విషయంలో నేను అనుభవజ్ఞుడను. దేవుడు నాతో సంభాషిస్తాడు. ఒక లక్షకుపైబడిన సంకేతాలను అతడు నా చేతి ద్వారా చూపించాడు. నిజానికి నేను ప్రపంచ ప్రవక్తలందరిని గౌరవిస్తాను. వారి గ్రంథాలను కూడ గౌరవిస్తాను. కాని ఇస్లాం ధర్మమునే సజీవ ధర్మముగా భావిస్తాను. ఎందుకనగా ఈ ధర్మం వలనే నేను అల్లాహ్ తాలాను ధర్శించుకొను భాగ్యాన్ని పొందాను.

మరల వారు ఇలా తెలిపారు. ఏ వ్యక్తికి అయితే నేను తెల్పిన ఈ విషయంపై అనుమానం ఉన్నదో అట్టి వ్యక్తి పరిశోధనలు చేయుటకు మా వద్ద రెండు నెలలు ఉండవచ్చును. అట్టి వ్యక్తికి చెందిన అన్ని రకాల ఖర్చులను ఆ రెండు నెలలు నేను భరిస్తాను. మరల ఇలా తెలిపారు. నా దృష్టిలో సజీవ ధర్మమే అసలైన ధర్మము. సజీవ మరియు తాజా తాజా సంకేతాల ద్వారా సజీవ దేవున్ని దర్శింపజేయవలెను. అంతేగాని కేవలం వాగ్దానాలు మాత్రమే ఉన్నచో అవి మతపరమైన సిద్ధాంతాలకు పనికిరానివి, నారాధారణమైనవిగానే భావించబడును.

(చశ్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 427–428)

ఎవరెవరైతే హుజూర్ (అ) గారి ఈ వాగ్ధానంతో ప్రయోజనం పొందాలను కున్నారో వారందరు ప్రయోజనాన్ని పొందారు. విజయాన్ని సాధించారు. హుజూర్ (అ) సన్నిధిలో ఉన్నారు. ఆ తరువాత హుజూర్ (అ)ను స్వీకరించారు.

నేడు కూడ హుజూర్ (అ) గారి ఈ బోధనలు ఖజాయిన్ పేరుతో అసంఖ్యామైన ప్రజానికానికి దైవత్వం వైపు నడిపిస్తున్నాయి. కావున వీటిని గూర్చిమనం అన్యులకు తెలియపర్చడంతో పాటు మనం స్వయముగా హుజూర్ (అ) గారి బోధనల నుండి పూర్తి స్థాయిలో ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అప్పుడే మనం చేసిన బైఅత్ యొక్క ముఖ్యోద్దేశం పూర్తి అవుతుంది.

మరల హుజూర్ (అ) ఖుర్ఆన్ కరీం ప్రత్యేకతలను గూర్చి పేర్కొనుచు ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీంకు నాలుగు ప్రత్యేక విశిష్టతలు గలవు. వాటి వివరణలు ఈ విధముగా గలవు. " ఖుర్ఆన్ షరీఫ్‌కు ఉన్నటు వంటి విశిష్టతలలో మొదటి విశిష్టత అనర్గాళము, విపూలీకరము. మానవుని అనర్గాళము మరియు విపూలీకరణకు పూర్తి భిన్నముగా, ప్రత్యేకమైనదిగా గలదు. ఎందుకనగా మానవుని అనర్గాళము, విపూలీకరణకు చెందిన పదాల పరిమితముగా ఉంటాయి. కావున ఎప్పటి వరకైతే మానవుడు తన వాక్యనిర్మాణంలో మితిమీరిన ప్రాసను, కల్పితమును , ఇతర విషయాలను జోడించనంత వరకు అట్టి మానవుడు తన అనర్గాళము, విపూలీకరణలో అత్యున్నత స్థాయికి చేరుకోలేడు. " కాని అల్లాహ్ తాలా గ్రంథము మాత్రం వీటన్నింటిని నుండి చాలా పవిత్రముగా ఉన్నది. ఎందులో ఎలాంటి కల్పితాలు లేవు. " ఖుర్ఆన్ షరీఫ్‌కు ఉన్నటు వంటి రెండవ విశిష్టత ఏమిటనగా, అందులో పొందుపర్చబడిన గాధలన్నియు వాస్తవానికి భవిష్యవాణి రూపంలో పేర్కొనబడ్డాయి. ఈ విషయంను గూర్చి అనేక చోట్ల సూచనలను కూడ చేసింది. " ఈ విషయాన్ని కూడ మనం ఖుర్ఆన్ కరీంలో చూడవచ్చును. "ఖుర్ఆన్ కరీంకు ఉన్నటువంటి మూడవ విశిష్టత ఏమిటనగా, దాని బోధనలు మానవుని స్వభావంను దాని సంపూర్ణ స్థాయికి చేర్చుటకు కావలసిన అన్ని రకాల సామాగ్రిని తనలో దాచుకున్నది. నమ్మకం అనే స్థాయికి చేరుకోవడానికి మానవునికి కావలసిన అన్ని రకాల సంకేతాలు, ఆధారాలు అన్నియు ఆ గ్రంథములో గలవు. నాలుగవ విశిష్టత ఏమిటనగా, సంపూర్ణముగా ఆ గ్రంథమును అనుసరించువారిని దేవునికి ఎంతగా దగ్గరికి చేస్తుందనగా వారు దైవ సంభాషణల పరంపర భాగ్యాన్ని పొందుతారు. వారి ద్వారా స్పష్టమైన సంకేతాలు బహిర్గతం అవుతాయి. మనస్సు పవిత్రమవుతుంది. విశ్వాస పటిష్టత వారికి లభిస్తుంది. అంతేగాకా ఖుర్ఆన్ షరీఫ్ యొక్క ఈ చిట్కాచాలా బాగా గుర్తుంచు కోవలసినది. పరిపూర్ణ విశ్వాసుడిపై ఆకాశ సంకేతాల రూపంలో కురిసే అనుగ్రహం అది కేవలం అల్లాహ్ తాలా యొక్క అక బహుమానం. కావునా కారణంను ఎవరు కూడ తన ప్రత్యేకతగా చెప్పుకోలేరు. పరిపూర్ణ మానవుని యొక్క వ్యక్తిగత విశిష్టతలు ఏమిటనగా, అతని నిష్టాపరత, ధార్మికత, పవిత్రత, విశ్వాస పటిష్టత మరియు విశ్వాస స్థిరత్వంలు మాత్రమే. ఉదా॥ ఒకవేళ ఏ గోడపైనైన సూర్యుని కిరణాలు పడినచో ఆ కిరణాలు పడడం ఆ గోడ యొక్క ప్రత్యేకత వలన కాదు. ఆ ప్రత్యేకత వేరేదై కూడ ఉండవచ్చును. నిజానికి గోడకు ఉండవలసిన ప్రత్యేకత ఏమిటనగా అది ఒక గట్టి బండరాయిపై కట్టవలసి ఉండాలి. ఎంతపటిష్టముగా దాని గోడలు ఉండవలెననగా, వరదలు, తూఫానులు, గాలులు, వర్షం ఎంతగా కురిసిన కూడ ఆ గోడ చెక్కుచెదర కుండా ఉండాలి. "(చశ్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 268, అపేబంధం)

కావున విశ్వాసం కూడ ఇలాగే ఉండాలి. ఖుర్ఆన్ కరీంను అల్లాహ్ తాలా యొక్క పవిత్రమైన గ్రంథముగా భావించి, దానికి అనుగుణముగా కూడ నడుచుకొను స్థితి ఏర్పడవలెను. అప్పుడే మన విశ్వాసం పటిష్టమవుతుంది. అప్పుడు ఆ విశ్వాసం మనలను అల్లాహ్‌తో కలుపుతుంది. ఏ గాలివాన, ఏ తూఫాన్, ఏ వ్యతిరేకత మనలను మన విశ్వాసం నుండి కదిలించదు. ఇది మానవుని ప్రత్యేకత. అట్టి మానవునిపై ఎల్లప్పుడు అల్లాహ్ తాలా యొక్క వాక్యముల తేజస్సు కురుస్తుంది. దానిని అర్థం చేసుకోవడానికి అతడు ప్రయత్నిస్తాడు.

మరల ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీంఎంత గొప్ప శుభప్రదమైన గ్రంథమనగా, దానిని అనుసరించడం వలన ప్రతిఫలముగా మానవుని దుఆలు స్వీకరించబడుతాయి. వివరణాత్మకముగా తెల్పుచూ ఇలా పేర్కొన్నారు. " ఖుర్ఆన్ కరీం యొక్క అద్భుతమైన ప్రభావములలో ఒక ప్రభావమేమనగా, దానిని పరిపూర్ణముగా అనుసరించువారికి దుఆలు స్వీకరించబడు స్థాయి లభిస్తుంది. వారి దుఆలు ఆమోదించబడుతాయి. అల్లాహ్ తాలా తన ప్రియమైన వాక్యముల ద్వారా ప్రభావశీలతతో వారికి సమాచారంను అందిస్తాడు. ప్రత్యేకించి శత్రువులకు వ్యతిరేకముగా సహాయంను అందిస్తాడు. అంతేగాకా సహాయార్థం తన భవిష్యకార్యచరణను గూర్చి తెలియజేస్తాడు. "

(చష్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 271, అనుబంధం)

ఖుర్ఆన్ కరీంలో అన్ని రకాల మార్గదర్శకాలు ఉన్నాయి అని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు. " అరబ్‌కు చెందిన అన్యారాధుల వలే ఈ దేశానికి చెందిన మతగ్రంథాలను పొందినవారు కూడ పాపములలో కూరుకపోయారు. క్రైస్తవులు పాపపరిహారపు సిద్ధాతంను వ్యాపింపజేస్తూ , దానిపై నమ్మకంను ఏర్పర్చుకొని వారు ఎన్ని పాపములు చేసిన క్షమించబడుతాయనే ఆలోచనలో ఉన్నారు. మరోవైపు యూదులు మేము చేసిన మా పాపముల వలన కేవలం కొన్ని రోజులు మాత్రమే నరకంలో ఉంటాము. ఎక్కువ రోజులు ఉండము అని ప్రచారం చేసుకునేవారు. ఈ విషయాన్ని గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్ లో ఈ విధముగా తెల్పుచున్నాడు. జాలిక బి అన్నహుం ఖాలూ అన్ తమస్సనా న్నారు ఇల్లా అయ్యామమ్ మ్మఅదూదాతిన్ వ్వ ఘర్రహుం ఫి దీనిహిం మ్మా కానూ యఫ్తరూన్ (ఆలే ఇమ్రాన్: 25) ...వారికి ఇంతటి ధైర్యం, ఇంత సహాసం కలగడానికి గల కారణం నరకపు ఆగ్నిలో " వారు పాల్పడుతున్న పాపములకు ధైర్యం ఎక్కడి నుండి వస్తుంది?. అందుకు కారణం నేను చదివి వినిపించిన ఈ సూక్తిలో తెల్పబడింది. వారే ఇలా అంగీకరించారు. " నరకపు అగ్ని మమ్ములను కాల్చినచో అది కేవలం కొన్ని రోజులు మాత్రమే. వారు చేసే మోసాలకు కూడ వారికి గర్వం కలిగేది. అందుకే వారికి ఇలాంటి ఆలోచనలు వచ్చేవి. కావున దైవ గ్రంథాలను పొందినవారు మరియు అరబ్‌కు చెందిన అన్యారాధులు నీచాతినీచమైన వ్యవహారాలు చేపట్టేవారు. పాపాములు చేసి పుణ్యకార్యములుచేసినట్లుగా భావించుకునేవారు. అంతేగాని పాపాముల నుండి వైదొలిగేవారు మాత్రం కాదు. శాంతి సామరస్యతలలో భంగాన్ని కల్గించేవారు. అందువలన అల్లాహ్ తాలా తన ప్రవక్త చేతికి అన్నాను ప్రాంతం అధికారంను ఇచ్చి వారి ద్వారా పేదవారిని కాపాడలనుకున్నాడు. ఎందుకనగా అరబ్ ప్రాంతం అన్నాను ప్రాంతంతో కలిసియున్నది. ఆ ప్రాంతం ప్రజలు ఏ రాజ్యాధికారంలో పరిగణించబడేవారు కాదు. అందుకే ప్రతి వర్గం వారు హద్దులు మీరిన ధైర్యసాహసాలతో జీవితాన్ని జీవించేవారు. వారి కోసంఎలాంటి శిక్షాస్మృతి లేదు కావున వారు రోజు రోజుకు పాపాలలో అధికమించసాగారు. అందువలన అల్లాహ్ తాలా ఆ ప్రాంతంపై కనికరంను చూపుతూ .......ఆ ప్రాంతంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆ ప్రాంతానికి కేవలం ఒక సందేశహరుడిగానే కాకుండా ఒక చక్రవర్తిగా కూడ అధికారాన్ని కల్పించాడు. మరియు ఖుర్ఆన్ షరీఫ్‌ను ఒక పరిపూర్ణ రాజ్యంగముగా అందించాడు. అందులో

వ్యవస్థలు, సైన్యాధికారాలు, ఆర్థికవ్యవహారాలు, మార్గదర్శకాలు అన్నింటిని పొందుపర్చడం జరిగింది. కావున ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక చక్రవర్తిగా అన్ని వర్గాల వారికి నాయకుడిగా కొనసాగారు. అందువలన అన్ని మతాల వారు తమతమ వ్యాజ్యాలను హుజూర్ (స) వద్ద తీర్మాణించుటకు వచ్చేవారు. ఖుర్ఆన్ షరీఫ్ ద్వారా తెలియునదేమనగా, ఒకసారి ఒక ముసల్మానుడు మరియు ఒక యూదుని వ్యవహారం ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంల ముందు వచ్చింది. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ వ్యవహారానికి చెందిన పూర్వపరాలను పరిశీలించి యూదున్ని సరిచేశారు. ముసల్మానుడి పక్షమున తీర్పునిచ్చారు. కాని కొందరు అజ్ఞాన వ్యతిరేకులు ఖుర్ఆన్ షరీఫ్‌ను క్షుణ్ణముగా అర్థం చేసుకోకుండానే వారు అన్ని వ్యవహారాలను ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వంతో పోల్చి చూస్తుంటారు. నిజానికి ఇలాంటి శిక్షలు ఖిలాఫత్ అనగా చక్రవర్తి స్థానంలో ఇవ్వబడేవి. " (చష్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 242-243)

మరల ఖుర్ఆన్ కరీం ద్వారా పవిత్రమైన జీవిత విధానాన్ని పొందే అంశంను గూర్చిప్రస్తావించుతూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. "ప్రతి వస్తువు యొక్క ప్రత్యేకత ఏ ఉద్దేశం కోసం అది సృష్టించబడిందో ఆ ఉద్దేశమును ఉత్తమముగా నెరవేర్చడంలోనే ఉన్నది అనే విషయ ం ద్వార స్పష్టమవుతుంది. ఉదా॥ ఒక ఎద్దును వ్యవసాయ పనుల కోసం కొనుగోలు చేసినచో ఆ ఎద్దు వ్యవసాయ పనులను చక్కగా చెసినప్పుడే దానికి ఒక ప్రత్యేకత సంతరించుకుంటుంది. " ఎద్దును నాగలి దున్నడం కోసం కొనుగోలు చేసినప్పుడు దానిని నాగలి దున్నడం కోసమే ఉపయోగించాలి. నాగలికి సహకరించినప్పుడే దానిని పనినేర్చిన ఎద్దు అని అంటారు. " దీని ద్వారా తెలియునదేమనగా దైవ గ్రంథాల ముఖ్యోద్దేశము కూడ వాటిని అనుసరించువారికి తమ బోధనలు, ప్రభావాల ద్వారా సంస్కరణకు కావలసిన శక్తిని మరియు ఆధ్యాత్మిక ప్రాధాన్యతను కల్పిస్తూ అన్ని రకాల పాపాముల నుండి, చెడుల నుండి వారిని దూరం చేసి ఒక పవిత్రమైన జీవనాన్ని అందించాలి. ఆ తరువాత వారిని పవిత్రులుగా చేసిన తరువాత దైవదర్శనం కోసం ఒక సంపూర్ణమైన ఆధ్యాత్మికదృష్టిని అనుగ్రహించాలి. అన్ని సుఖశాంతులకు మూలాధారమైన ఆ అసాధారణ దైవంతో ప్రేమాభిమానాలతో కూడిన పవిత్రమైన అనుబంధాన్ని ఏర్పర్చాలి. అంతేగాని ప్రాపంచిక విద్యను నేర్పించడం, ప్రపంచంలోని నూతన అవిష్కరణలను గూర్చి తెలియజేయడం ఆ దైవ గ్రంథాల ఉద్దేశం ఏమాత్రం కాదు.

మొత్తానికి ఒక వివేకవంతుడు, న్యాయబద్ధ స్వభావం గల వ్యక్తి దృష్టిలో దైవ గ్రంథం యొక్క ముఖ్యోద్దేశం దైవాన్ని కల్పించడం, దైవ ఉనికి పట్ల వారిని నమ్మకపు స్థాయికి చేర్చడం, దేవుని వైభవాన్ని మరియు ప్రతాపాన్ని మనస్సులో నింపి, పాపాముల నుండి వారిని కాపాడడమే అని అర్థం చేసుకోవడం కష్టతరమేమి కాదు. అంతేగాని మనస్సులోని మలినాన్ని దూరం చేయలేని, పాపములను ద్వేషించునట్టి పవిత్రమైన మార్పును, పరిపూర్ణ జ్ఞానాన్ని అందించని గ్రంథంను మనం ఏమి చేసుకోగలము. గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా పాపము వైపు మళ్ళించు భావాలు చాలా భయంకరముగా ఉంటాయి. కావున సజీవ దైవపు విజ్ఞానపు తేజస్సులు, దైవత్వపు ప్రతాపం మరియు వైభవం, సృష్టియొక్క సంకేతాలు వర్షం వలే కురువనంత వరకు పాపపు ఆలోచనలు ఏ విధముగాను దూరం కాలేవు. దేవున్ని మానవుడు దైవత్వపు శక్తులతో సమీపం నుండి చూడనంత వరకు అనగా రెండు అడుగుల దూరంలో ఉన్న సింహాన్ని మేక చూసినట్లుగా చూడనంత వరకు పాపపు ఆలోచనలు దూరం కాలేవు. మానవుడు పాపపు భావాల నుండి దూరం కావడం చాలా ముఖ్యం. ఈ క్రమంలో అతని మనస్సులో దేవుని వైభవం ఎంతగా నిండవలెననగా, అతని ప్రమేయం లేకుండా కలిగే మనోవాంచలను ఒక పిడుగువలె అతనిపై పడి అతని నిష్కాపరత సామాగ్రిని నాశనం చేయునట్టివాటిని దూరం చేసుకోవాలి. కాని ఆ అదుపులేని అపవిత్ర భావాలు పవిత్ర భావాలను మైమరిపింపజేస్తాయి. కేవలం తన ప్రయత్నం వలనే ఆ చెడు భావాలు దూరం కాగలవా?. లేదా తాను ఊహించుకునే ఆలోచనల క్రింద అవి నలిగిపోగలవా?. లేదా పాపపు పరిహారపు సిద్ధాంతాల వలన అవి రాకుండా ఉండగలవా?. మనస్సును బాధించకుండా ఉండగలవా?. అలా ఎన్నడు కాదు. ఇది సాధారణ విషయము కాదు. నిజానికి మిగిలిన విషయాలకంటే చాలా ముఖ్యమైనది, వివేకవంతులు ఆలోచించదగినది. సంబంధం లేకున్నా, సహవాసం చేయకున్నా నాశనం చేయునట్టి ఈ పాపము, తప్పిదముల నుండి ఎలాం సురక్షితముగా ఉండగలరు?. మానవుడు తన నమ్మకమైన భావాలను కేవలం ఆలోచనల పరమైన భావాల వలన ఎలా వదిలివేయగలడు?. " మనస్సుకు లభించే మధుర భావాలను కేవలం ఊహాగానాల వలన అనగా అవుతుంది. ఇన్షా అల్లాహ్ మనకు దొరుకుతుంది. తరువాత దొరుకుతుంది. ఎప్పుడు దొరుకుతుంది? ఏ విధముగా దొరుకుతుంది?. వంటి వాటివలన వాటిని వదులుకోలేదు. " హ౦ మరల ఇలా తెలిపారు. కాని ఒక నమ్మకం మరొక నమ్మకాన్ని మర్చిపోవునట్లు చేయును. ఉదా॥ ఒక అడివిని గూర్చి " అనగా అడవులను గూర్చి" అనేక దుప్పిలను చాలా సులువుగా పట్టుకోవచ్చునని తెలిసినప్పుడు మనం ఆ విశ్వసనీయమైన సమాచారం మేరకు ముందడుగు వేయుటకు సిద్ధముగా ఉంటాము. కాని అక్కడ 50 పెద్ద పులులు ఉన్నాయని తెలిసినచో, వేలాది పాములు ఉన్నాయని తెలిసినచో అప్పుడు మనం మనం ఆలోచనలను వదిలి వేసుకుంటాము. అదే విధముగా ఇలాంటి స్థాయికి చెందిన నమ్మకం లేనిచో మనం పాపముల నుండి దూరం కాలేము." పాపాలములను దూరం చేసుకోవడానికి గల విధానం కూడ ఇదే. అనగా ఒకవేళ మనం ఈ పాపం చేసినచో మనకు తాత్కాలిక ఆనందం లభించినప్పటికి కాని ఆ పాపం చేయడం వలన ఏ విధముగానైతే మనం వేటకు వెళ్ళుదాం అనుకున్నప్పుడు పెద్ద పులులు, పాములు ఉన్నాయని తెలియగానే భయంతో మనం ఎలా వేటను వదిలివేస్తామో అదే విధముగా దేవుడు చాలా కఠినముగా శిక్షిస్తాడు అని తెలిసినచో వాటి నుండి దూరం ఉండగలరు. ఒకవేళ మనం పాపం చేసినచో అతని శిక్షకు గురి అవుతాము అనే భయం కల్గినప్పుడు కూడ దూరం ఉండగలడు.

మరల ఇలా తెలిపారు. " ఇనుము మరొక ఇనుము ద్వారా తెగిపడుతుంది. అందుకే నిర్లక్ష్యపు పరదాలను తునాతునకలు చేసి శరీరం కపించునట్టి మరియు మరణాన్ని కళ్ళకు కట్టినట్లుగా చూపించినప్పుడు , ఇలాంటి భయాన్ని మనస్సులో కల్పించినప్పుడే వాటి వలన అన్ని రకాల మనోభావాల సంబంధాలు తెగిపోతాయి. మానవుడు ఒక అద్భుత హస్తం ద్వారా అల్లాహ్ వైపు ఆకర్శితుడు అవుతాడు. అప్పుడు అతని మనస్సు దేవుడు ఉన్నాడు అనే ఒక ఖచ్చితమైన నమ్మకంతో నిండిపోతుంది. అతడు విచ్చలవిడిగా తిరిగే నెరస్థుడిని ఎన్నడు విడిచి పెట్టడు అనే నమ్మకాన్ని కల్గిస్తుంది. కావున నిజమైన పవిత్రతను కోరుకునేవారికి ఈ అవసరంను తీర్చలేనటు వంటి గ్రంథము అప్పగించినచో వారికి ఏలాంటి ప్రయోజనం చేకూరును?. అందుకే నేను ప్రతి ఒక్కరికి తెలియజేయు విషయమేమనగా, ఈ అవసరాలన్నింటిని పూర్తి చేయునట్టి గ్రంథము కేవలం ఖుర్ఆన్ షరీఫ్ ఒక్కటే. దాని ద్వారా మనవుడు అల్లాహ్‌వైపు ఆకర్షింపబడుతాడు. ప్రాపంచిక వ్యామోహం చల్లారిపోతుంది. ఎంతో పవిత్రుడైనటువంటి ఆ అల్లాహ్ ఆదేశాలను తూచ తప్పకుండా పాటించినప్పుడు తనకు తానుగా ప్రత్యక్షమవుతాడు. అతడు సర్వశక్తివంతుడు. అతని శక్తులను గూర్చి అన్యజాతులు ఎరుగవు?.ఖుర్ఆన్‌ను అనుసరించు మానవునికి అల్లాహ్ స్వయముగా ఆ శక్తులను చూపించును. " ఈ వాక్యమును ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. అనగా ఖుర్ఆన్ ను అనుసరించువారికి అల్లాహ్ తాలా స్వయముగా చూపించును. " విశ్వవ్యాప్తముగా చుట్టి తీసుకవచ్చును. ఆపై తాను ఉన్నాను అనే పిలుపుతో తన ఉనికికి, అస్థిత్వానికి చెందిన సమాచారంను అందించును. "

కావున ఖుర్ఆన్ ను గూర్చిన ఈ అవగాహన, అర్థం మానవునికి ఉండాలి. ఇవి ఆ ఖుర్ఆన్ యొక్క బోధనల ప్రతిఫలమే అని మన ఆచరణల ద్వారా బహిర్గతం కావలెను. అలా కానిచో ఇతర మతాల వారి వలే మన విశ్వాసం కూడ కేవలం ఒక ప్రకటనగా మాత్రమే నిలిచిపోతుంది. ఇప్పుడు ఇక్కడ తెల్పడం జరిగింది. ఖుర్ఆన్ కరీం సంస్కరిస్తుంది. కాని ఇతర గ్రంథాలు సంస్కరించలేవు. వాటిలో వాటి బోధనలను పరిపూర్ణముగా లేకపోవడం కారణం. అందుకే సంస్కరించలేవు. ఒకవేళ మనం ఖుర్ఆన్‌ను విశ్వసించినప్పటికి మన సంస్కరణ జరగడం లేనిచో అది మన తప్పిదము మాత్రమే. ఎందుకనగా హుజూర్ (అ) తెల్పినట్లుగా పరిపూర్ణ అనుసరణ తప్పనిసరి. పరిపూర్ణంగా మనం అనుసరించనిచో మనలో ఏ విధముగా సంస్కరణ జరుగుతుంది. అందుకు అనుగుణముగా నడుచుకోనట్లైయితే మనలో ఏ విధముగా మార్పు వస్తుంది. అందుకే మనం పరిపూర్ణముగా అనురించుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

ఇందుకు మనకు భాగ్యాన్ని కల్పించుగాకా!.

మరల వారు (అ) ఇలా తెలిపారు. " ....... మా పరిశీలన, మా అనుభవం , ఇంతకు ముందు తెల్పినవాటన్నింటికి సాక్ష్యమేమనగా ఖుర్‌ఆన్ షరీఫ్ తన ఆధ్యాత్మిక ప్రాధాన్యత వలన, తనలో ఉన్నటు వంటి తేజస్సు వలన తనను స్వచ్ఛతతో అనుసరించువారిని తనవైపు ఆకర్షిస్తుంది. అతని మనస్సును తేజస్సుతో నింపుతుంది. ఆపై గొప్ప గొప్ప సంకేతాలను ప్రదర్శింపజేసి అల్లాహ్ తాలాతో పటిష్టమైన ఒక అనుబంధాన్ని ఏర్పరుస్తుంది. ఆ అనుబంధం ఏ ఖడ్గంతో కూడ ముక్కలు ముక్కలు కాలేదు. ఖుర్‌ఆన్ మనోదృష్టిని తెరుస్తుంది. పాపము అనే చెడు దృష్టిని మూసివేస్తుంది. దేవుని అతి ప్రియమైన సంభాషణలు, సంబోధనల పరంపరల భాగ్యాన్ని అనుగ్రహిస్తుంది. గోప్యమైన విషయాలను తెలియజేస్తుంది. దుఆలు చేయువారికి తన వాక్యముల ద్వారా శుభవార్తలను అందిస్తుంది. ఖుర్‌ఆన్‌ను స్వచ్ఛతతో అనుసరించు వారితో పోరాడు వారిపై అల్లాహ్ తాలా తన ప్రతాపంతో కూడిన నిదర్శనాలతో బహిర్గతం అవుతాడు. ఆపై తన గ్రంథాన్ని అనుసరించు దాసునికి తోడుగా ఉన్నాను అని బహిర్గత పరుస్తాడు. "

(చష్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 305-309)

అనగా స్వచ్ఛమైన అనుచరుడు కావడమే ఇందుకు తగిన నిబంధన.

ఖుర్‌ఆన్ కరీం విగ్రహారాధన నుండి విముక్తినికల్గిస్తుంది అనే విషయాన్ని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఖుర్‌ఆన్ షరీఫ్ ఏకేశ్వర ఆరాధనకు చెందిన విత్తనాన్ని అరబ్, ఫారిస్, ఈజిప్ట్, సిరియా, భారతదేశం, చైనా, అఫ్గానిస్తాన్, కశ్మీర్ వంటి దేశాలలో విత్తినది. అంతేగాకుండా అనేక దేశాల నుండి విగ్రహారాధనను, ఇతర ప్రాణకోటి ఆరాధనలను కూకటి వ్రేళ్ళతో సహా పెకిలించినది. ఇంతగొప్ప కార్యక్రమానికి ఏ కాలంలో కూడ ఉదాహరణ మనకు లభించదు. "

(చష్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 77)

ప్రారంభకాలంలో విస్తరించినటు వంటి ఇస్లాం ఆయా దేశాలలో అన్యారాధనను అంతం చేసింది. ఇది ఖుర్‌ఆన్ కరీం బోధనలకు అనుగుణముగా ఆచరించడం వలనే సాధ్యమైనది. అందుకే మన పూర్వీకులు ఇస్లాంను స్వీకరించారు. కాని ఒకవేళ మనం ఆయా బోధనలను అనుసరించనిచో తిరిగి మనం మరల పురాతన అంధాకరంలోకి వెళ్ళిపోతాము. ఖుర్‌ఆన్ కరీం బోధనలు అత్యున్నతమైన బోధనలు. ఆయా బోధనలను గూర్చి హుజూర్ (అ) ఇలా తెలిపారు.

"ప్రపంచ తొలినాళ్ళలో అవతరించబడిన దైవ గ్రంథాలన్నియు పరిపూర్ణమైన దైవ గ్రంథాలు కావని మన మేధస్సు గట్టిగా నమ్ముతుంది. " ప్రారంభపు కాలంలో అవతరించిన గ్రంథాలు పరిపూర్ణమైనవి కావని మన వివేకం చెబుతుంది. "ఆ గ్రంథాలు కేవలం పసిపిల్లలకు అక్షరాలు నేర్పించునట్టి ఉపధ్యాయులను పోలినట్లు ఉండును. " పిల్లలకు అ ఆ ఇ ఈ లు నేర్పినట్లుగా ఉన్నవి. " దీని ద్వారా స్పష్టముగా తెలియునదేమనగా ప్రారంభములో నేర్పించే విద్యకు చాలా తెలివి తేటలు, అర్హతలు ఉండవలసిన అవసరమే లేదు. " చిన్న పిల్లలకు విద్యను నేర్పించుటకు అ ఆ లు నేర్పించుటకు ఎక్కువ చదువు కున్నవారే కావాలనే అవసరం ఏమియు లేదు. " కాని ఏ కాలంలోనైతే మానవ పరిశోధనల పరంపర ప్రగతిని సాధించినదో, మానవ జాతి రకరకాల తప్పిదాలకు గురైనప్పుడు అతి వివేకవంతమైన బోధనల అవసరం ఏర్పడింది. ప్రత్యేకించి ప్రపంచంలో అంధాకారం వ్యాపించింది. మానవ ఆలోచనలు రకరకాల విద్యా, విజ్ఞాన తప్పిదాలలో మసకబారిపోయాయి. అప్పుడు ఒక అత్యున్నతమైన, పరిపూర్ణమైన బోధనల అవసరం ఏర్పడింది. అవి ఖుర్‌ఆన్ బోధనలే. కాని ప్రారంభకాలంలో ఇలాంటి పరిపూర్ణ బోధనల అవసరమే లేకుండెను. ఎందుకనగా ఆ కాలంలో మానవ మేధస్సు ఇంకా పరిపక్వానికి చేరుకోలేదు. అతని మేధస్సులో క్రూరత్వం, వికృతత్వపు ఆలోచనలు జనించలేదు. కాని ఖుర్‌ఆన్ గ్రంథానికి మాత్రం అత్యున్నత బోధనల అవశ్యకత ఏర్పడినది. ఎందుకనగా ఈ గ్రంథము ప్రపంచం గాఢాంధకారంలోకి చేరిన సమయాన అవతరించింది. అంతేగాకా తప్పుడు సిద్ధాంతాలను తమ మనస్సలో భద్రపర్చుకున్న వారిని, దుష్కార్యములు ఒక అలవాటుగా మార్చుకున్న వారిని సంస్కరించుటకు అవతరించింది. "

(చశ్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 70 అనుబంధం)

మానవ మేధస్సు పరిపక్వతము చేరిన తరువాతయే ఖుర్‌ఆన్ బోధనలు అవతరించాయి. అప్పటికే చెడులన్నియు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. వాటిలో మానవుడు మునిగిపోతున్నాడు. అందుకే ఆకాలమును అనుసరించి బోధనలు అవతరించాయి. మరల ఖుర్‌ఆన్ కరీం విశ్వవ్యాప్త గ్రంథమని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. గుర్తుంచుకొను విషయమేమనగా, " ప్రారంభకాలంలో కూడ మానవజాతికి ఒక దైవగ్రంథము అనుగ్రహించబడింది అను విషయము సరైనదే, నిజమైనదే. " మరల ఇలా తెలిపారు. " ..... ఇక్కడ ఎవరైన ప్రారంభకాలంలో మానవ జాతికి కేవలం ఒకే ఒక దైవ గ్రంథాన్ని ఎందుకు అనుగ్రహించబడింది? ప్రతి జాతికి వేరు వేరు గ్రంథాలను అనుగ్రహించవచ్చును కదా? అని ప్రశ్నించవచ్చును. అందుకు సమాధానమేమనగా, ప్రారంభకాలంలో మానవజాతి చాలా తక్కువ సంఖ్యలో ఉన్నది. ఒక వర్గమువారు అని పిలువబడునంతగా కూడ వారి సంఖ్య లేకుండెను. అందుకే వారందరి కొరకు కేవలం ఒకే ఒక దైవ గ్రంథమును అనుగ్రహించడం జరిగింది. ఆ తరువాత మానవులు ప్రపంచ వ్యాప్తముగా విస్తరించడం జరిగింది. అలా ఒక్కొక్క భూభాగంలో ఉన్న సముధాయాన్ని ఒక వర్గముగా పిలువడం జరిగింది. ఇక వారందరు సుదూర ప్రాంతాలలో ఉన్నందున ఒక జాతి ప్రజలకు మరొక జాతి ప్రజల మంచి చెడుల సమాచారం తెలిసేది కాదు. అలాంటి కాలంలో అల్లాహ్ తాలా వివేకం, సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ ప్రతి జాతి ప్రజల కొరకు ఒక్కొక్క అవతార పురుషుడిని, ఒక్కొక్క దైవ గ్రంథాన్ని అవతరింప జేయాలని నిశ్చయించుకున్నాడు. కావున అలాగే చేశాడు. ఆ తరువాత మానవ జాతి ఈ ప్రపంచంలో అభివృద్ధి చెందుతూ పరస్పరం మిత్ర సంబంధాలు ఏర్పర్చుకున్న తరుణంలో, ఒకదేశ ప్రజలు మరొక దేశ ప్రజలతో మమేకం కావడం, వ్యాపారాలు చేయడం ప్రారంభించిన తరువాత ఫలాన ప్రాంతంలో ఫలాన ప్రజలు ఉన్నారనే విషయాన్ని తెలుసుకోగలిగారు. అప్పుడు అల్లాహ్ తాలా ఆయా ప్రజలందరిని మరల ఒకే జాతి ప్రజలుగా తీర్చిదిద్దాలని నిశ్చయించుకున్నాడు. అందుకే వివిధ జాతులను మరల ఒకే జాతిగా మమేకం చేయాలనుకున్నాడు. అప్పుడు అల్లాహ్ తాలా ప్రపంచంలో అన్ని ప్రాంతాల వారి కోసం ఒకే ఒక గ్రంథాన్ని అవతరింపజేశాడు. ఆ గ్రంథములో ఈ విధముగా ఆదేశించాడు. ఏయే ఏయే కాలంలో ఈ గ్రంథము వారి వారి దేశానికి చేరుతుందో ఆయా ప్రజలు ఈ గ్రంథాన్ని తప్పనిసరిగా స్వీకరించాలి. దీనిని విశ్వసించాలి. ఆ గ్రంథమే ఖుర్‌ఆన్ షరీఫ్. ఈ గ్రంథమే ప్రపంచ ప్రజలందరి మధ్య ఒక అనుబంధాన్ని ఏర్పాటు చేయడం కోసం అవతరించినది. ఖుర్‌ఆన్ కు పూర్వం అవతరించినటు వంటి గ్రంథాలు ఒక ప్రత్యేక జాతి, తెగల కోసం అవతరించబడ్డాయి. ఈ క్రమంలోనే సిరియా, ఫారిస్, భారతదేశం, చైనా, ఈజిప్టు, రోమ్ వంటి దేశాల జాతుల వారి కోసం అవతరించబడిన ప్రవక్తలు, గ్రంథాలు కేవలం వారి వరకే పరిమితం. ఇతర జాతుల వారికి ఆయా గ్రంథాలతో ఎలాంటి సంబంధం, అనుబంధం లేదు. కాని అన్నింటి తరువాత ఖుర్‌ఆన్ షరీఫ్ అవతరించింది. ఈ గ్రంథము విశ్వవ్యాప్త గ్రంథము. ఇది ఒక ప్రత్యేకమైన జాతి వారి కోసము కాదు, ప్రపంచ ప్రజలందరి కోసం. అదే విధముగా ఖుర్‌ఆన్ షరీఫ్ నెమ్మది నెమ్మదిగా ప్రపంచ ప్రజలను ఒకే జాతిగా తీర్చుదిద్దడం కోసం అవతరించింది. పైగా నేటి కాలంలో ఉన్నటు వంటి సౌకర్యాలను చూసుకున్నచో అవి వివిధ జాతులందరిని ఒకే జాతిగా తీర్చిదిద్దగల సామర్థ్యములను కల్గియున్నాయి. ఒకే జాతిగా తీర్చిదిద్దుటకు ప్రాథమిక నిబంధన అయినా పరస్పర సంబంధాల కలయికను చూసి అది ఎంత సులువుగా మారిపోయిందనగా సంవత్సరాలుగా ప్రయాణించి చేరుకోవలసిన ప్రాంతాలను కూడ చాలా సులువుగా రోజులలోనే చేరుకుంటున్నారు. ఇక సమాచారం విషయానికి వచ్చినచో ఒక

| | |
|---|---|
| **అహదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్దీ, 38671) |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| | |
|---|---|
| **అహదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

విషయాన్ని తెలుసుకొనుటకు ఒక సంవత్సర కాలం పట్టినా కూడ ఇతర దేశాలలో ఏమి జరుగుతుందో తెలిసేది కాదు. అలాంటిది ఇప్పుడు కేవలం కొన్ని గంటలలోనే సమాచారంను తెలుసుకునే అవకాశం కూడ గలదు. ప్రపంచంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయి. జీవనశైలి ఒక నదీ ప్రవాహం వలే ఒకే దిశలో ప్రవహిస్తున్నట్లుగా కొనసాగుచున్నది. దీని ద్వారా కూడ స్పష్టముగా తెలియునదేమనగా ప్రపంచంలో చెల్లాచెదురుగా పడిఉన్న వివిధ జాతులను మరల ఒకే జాతిగా తీర్చిదిద్దాలని అల్లాహ్ తాలా సంకల్పించుకున్నాడు. వేలాది సంవత్సరాలుగా విడిపోయినా ప్రజలను తిరిగి కలపాలి అని అనుకుంటున్నాడు. ఈ విషయం ఖుర్ఆన్ షరీఫ్‌లో ఉన్నది. ఖుర్ఆన్ షరీఫ్ ఒక్కటే ఎంతో స్పష్టముగా బహిరంగముగా ఈ ప్రకటన చేసింది. అనగా ఖుర్ఆన్ షరీఫ్ ప్రపంచ జాతులన్నింటి కోసం అవతరించినది. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. యా అయ్యుహన్నాసు ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅన్ (ఆరాఫ్: 159) అనగా సమస్త ప్రజానికంతో ఇట్లనుము. నేను మీ అందరి కోసం ఒక సందేశహరుడిగా అవతరించాను. మరల ఇలా తెలిపాడు. వమా అర్‌సల్‌నాక ఇల్లా రహ్మతన్ లిల్ ఆలమీన్ (అన్బియా: 108) అనగా నేను సకల సామ్రాజ్య ప్రజలందరి కోసం నిన్ను ఒక కరుణా మయుడిగా అవతరింపజేశాను. మరల ఇలా తెలిపాడు. లి యకూన లిల్ ఆలమీన నజీర (అల్ ఫుర్ఖాన్: 2) అనగా నేను నిన్ను ప్రపంచ ప్రజలందరిని భయపెట్టువాడిగా అవతరింపజేశాను. కావున ఖుర్ఆన్ షరీఫ్ కంటే ముందు అవతరించిన ప్రపంచపు ఏ గ్రంథము కూడ ఇలాంటి ప్రకటన చేయలేదు అని మేము ఎలుగెత్తి చాటుతాము. వాస్తవాన్ని చూసినచో ప్రతి గ్రంథము తనను కేవలం ఒకే ఒక జాతికి పరిమితం చేసుకున్నట్లుగా తెలుస్తుంది. చివరికి ఏ ప్రవక్తనైతే క్రైస్తవులు దేవుని గా నిశ్చయించారో ఆ ప్రవక్త నోటి నుండి కూడ " నేను తప్పిపోయినా ఇస్రాయిలా సంతితి కోసం మాత్రమే అవతరించబడ్డాను " అనే పదాలు వెలువడ్డాయి. హజ్రత్ ఈసా బైబిల్‌లో ఈ విధముగానే పేర్కొన్నాడు. " నాటి కాలం కూడ ఈ విషయాన్ని బలపర్చింది. అనగా ఖుర్ఆన్ షరీఫ్ యొక్క ఈ ప్రకటన సమయస్ఫూర్తి ప్రచారం నిలిచింది. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతర కాలంలో ప్రచార మార్గలన్నియు తెరుచుకున్నాయి. " (చశ్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 74–77)

ఖుర్ఆన్ కరీంకు నాలుగు ప్రత్యేకతలు ఉన్నాయి. నాలుగు కారణాలు ఉన్నాయి అనే విషయాన్ని మరల ఇలా తెలిపారు.

హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ప్రతి వస్తువుకు నాలుగు ఉద్దేశాలుంటాయి. " అనగా నాలుగు కారణాలు, అవసరాలు ఉంటాయి. "ఆ నాలుగు ఉద్దేశాలు ఇలా గలవు. " ఆ నాలుగు ఉద్దేశాలు ఏమిటి? అనగా "కర్త ఉద్దేశం. " అనగా దానిని చేయువారు ఎవరు?. ఎందుకు చేస్తున్నాడు?. "బాహ్యవిశిష్టతలు " అలా బహిరంగముగా, ఆచరణాత్మకముగా చేయడానికి గలకారణాలేమిటి?. " ప్రాపంచిక ప్రయోజనం." దాని వలన ప్రపంచానికి ఎలాంటి ప్రయోజనం చేకూరుతుంది. "ముఖ్యోద్దేశం" ఆ పని చేయడానికి గల అసలు కారణం ఏమిటి?. వీటి అన్నింటినికి తగిన ప్రాథమికత మరియు సామాజికత ఏమిటి?. " ఇక్కడ ఖుర్ఆన్ షరీఫ్ యొక్క నాలుగు ఉద్దేశాలను తెల్పడం జరిగింది. " మరల ఇలా తెలిపారు. " ఈ గ్రంథాన్ని అవతరింపజేస్తున్నది ఎవరు? అని చూసినచో అందుకు సమాధానంగా అలీఫ్ లామ్ మీమ్ అని తెలుస్తుంది. అనగా నా దృష్టిలో అలీఫ్ లామ్ మీమ్ యొక్క అర్థం నేను అల్లాహ్‌ను సర్వజ్ఞుడను. అనగా నేను అల్లాహ్‌ను అందరి కంటే ఎక్కువ జ్ఞానాన్ని కల్గియున్నవాడిని. " అనగా మానవ జన్మయొక్క ముఖ్యోద్దేశం ఏమిటి? అనే విషయాన్ని అల్లాహ్‌కు బాగా తెలుసును. " ప్రాపంచిక ప్రయోజనంను చూసినచో జాలికల్ కితాబు అని గలదు. అనగా ఈ గ్రంథము సర్వజ్ఞుడైన అల్లాహ్ వైపు నుండి అవతరించినది అని అర్థం." కావున దీనిని అనుసరించి దీనినుండి చాలా ప్రయోజనాలను పొందవచ్చును. " ఇక బాహ్య విశిష్టతలను చూసినచో లా రయిబా ఫీహి అని గలదు. అనగా ఈ గ్రంథము యొక్క విశిష్టత, ప్రత్యేకత ఏమటనగా ఇందులో ఎలాంటి సంశయము లేదు. " అనగా ఇది ఎంతో సుందరమైన బోధనలను కల్గియున్నది. ఈ బోధనలకు సాటియే లేదు. "ఇందులో పేర్కొనబడిన విషయాలు పూర్తిగా స్వచ్ఛమైనవి. చేయబడిన వాగ్దానాలు ఆధారాలతో, తేజస్సుతో నిండియున్నాయి. " ఇకఈ గ్రంథము యొక్క ముఖ్యోద్దేశమును చూసినచో హుదన్ లిల్ ముత్తఖీన్ అని గలదు. అనగా ఈ గ్రంథాన్ని అవతరించుటకు గల ముఖ్యకారణమేమనగా, ఈ గ్రంథము ద్వారా ధర్మనిష్ఠాపరులకు మార్గదర్శకం చేయడం జరుగుతుంది. " (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 306–307)

ఒక స్వచ్ఛమైన గ్రంథము మరియు ధార్మిక గ్రంథము యొక్క లక్షణాలు ఇవే అయ్యి ఉండాలి.

మరల వారు (అ) బఖరఅ అధ్యాయపు మొదటి, రెండు, మూడవ సూక్తుల అనువాదంను చేస్తూ ఇలా తెలిపారు. "ధర్మనిష్టాపరతను చాలా ఉన్నత స్థాయిని కల్గిన నిత్యవసరముగా నిర్ధారించడం జరిగింది. ఖుర్ఆన్ కరీం యొక్క ముఖ్యోద్ధేశమును కూడ ఈ ధర్మనిష్టాపరతగానే పేర్కొనడం జరిగింది. ఈ క్రమంలనే రెండవ అధ్యాయంను ప్రారంభించినచో ఇలా పేర్కొనడం జరిగింది. అలీఫ్ లామ్ మీమ్ ం జాలికల్ కితాబు లా రయిబా ఫీహి హుదన్ ల్లిల్ ముత్తఖీన్ (బఖరహ్: 2–3) ఖుర్ఆన్ కరీం యొక్క ఈ క్రమ పద్దతి చాలా గొప్ప లక్ష్యాన్ని వ్యక్తపరుస్తుంది అనేది నా విశ్వాసం. అల్లాహ్ తాలా ఈ గ్రంథాన్ని గూర్చి నాలుగు ముఖ్యోద్ధేశాలను తెల్పినాడు. " అనగా నాలుగు కారణాలు మరియు ప్రయోజనాలు. " కర్తఎవరు?, ప్రాపంచిక ప్రయోజనం ఏమిటి?, బాహ్య ప్రయోజనం ఎలా ఉంటుంది?, ముఖ్యోద్దేశం ఏమిటి?. ప్రతి వస్తువుకు కూడ ఈ 4 కారణాలుంటాయి. ఖుర్ఆన్ కరీం చాలా సంపూర్ణముగా వాటిని తెలియజూపుతుంది. అలీఫ్ లామ్ మీమ్‌లో ఈ సంకేతము గలదు. అల్లాహ్ తాలా సర్వజ్ఞుడు. ఈ గ్రంథాన్ని హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింపజేశాడు. అనగా ఈ గ్రంథపు కర్త అల్లాహ్ అని తెలుస్తుంది. జాలికల్ కితాబు ఇది ప్రాపంచిక ప్రయోజనాన్ని తెలియజేస్తుంది." అనగా ఖుర్ఆన్ కరీం. " లేదా దీనిని ప్రయోజనంగా కూడ చెప్పుకోవచ్చును. " అనగా బాహ్యరూపంలో మన ముందు ఉన్నటు వంటి ఈ గ్రంథముకు అనుగుణముగా జీవనంను కొనసాగిస్తూ మానవుడు అనేక ప్రయోజనాలను పొందవచ్చును. " ఒక ప్రత్యేకత విషయానికి వచ్చినచో లా రయిబా ఫిహీ అని గలదు. అనగా ప్రతి వస్తువులో ఏదో ఒక సంశయం, అనుమానం, అపోహ కలుగవచ్చును. కాని ఖుర్ఆన్ కరీం ఎంత గొప్ప గ్రంథమనగా ఈ గ్రంథములో ఎలాంటి సంశయమే లేదు. " ఎలాంటి సంశయం లేదు అని తెల్పుటకే లా రయిబా అని పేర్కొనడం జరిగింది. ఇక్కడ అల్లాహ్ తాలాయే ఈ గ్రంథము యొక్క వైభవాన్ని తెల్పుచూ లా రయిబా అని పేర్కొన్నప్పుడు ప్రతి సహృదయుడి, స్వచ్ఛస్వభావికుడి మనస్సు ఎగిరి గంతులెస్తుంది. పైగా అందులో పేర్కొనబడిన మార్గదర్శకాలను అనుసరించాలని కుతూహలం చెందుతాడు. మేము చాలా విచారముగా తెల్పుచున్నాము. ఖుర్ఆన్ కరీం యొక్క ఈ స్పష్టమైన, స్వచ్ఛమైన వైభవాన్ని ప్రపంచం ముందు ప్రస్తావించడం లేదు. ఖుర్ఆన్ షరీఫ్ విశిష్టతలను గూర్చి గాని, మాహత్యములను గూర్చి గాని ప్రస్తావించడం లేదు. ఆ గ్రంథము ఎంతటి సౌందర్యాన్ని తన వాక్యములలో కల్గియున్నదనగా ప్రతి ఒక్కరు దానివైపు ఆకర్శింపబడుతారు. నిర్మోహమాటంగా ప్రతి ఒక్కరి మనస్సులు ఆ గ్రంథము ను గూర్చి ఆలోచించును.

ఉదా॥ ఒక సుందరమైన తోటను గూర్చి పొగిడినప్పుడు మరియు ఆ తోటలోని సువాసనలను వెదజల్లు చెట్లు, మనస్సును అహర్లదపర్చా మొక్కలు, ఆకులు, స్వచ్ఛమైన నీటితో కూడిన నదులు కాలువలుగా పారుతున్నట్లు ప్రస్తావించినప్పుడు ప్రతి ఒక్కరి మనస్సులో ఆ తోటను సందర్శించాలనే ఉత్సాహం, మనస్సును రంజిపజేసుకోవాలనే భావాలు ఉవ్విల్లూరుతాయి. అంతేగాకుండా ఆ తోటలో ప్రవహించే చెలిమ నీరు కొన్ని వ్యాదులను స్వస్థత పరుస్తుంది అని తెల్పినప్పుడు

**వర్తమాన ఖలీఫా వాఖ్యములు**

**"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**
**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)**

**దుఆ ఆశించువారు:** ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***


**సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్**



**SABIR BURQA HOUSE**
**ALL TYPES OF READYMADE BURQA**
**ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును**
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

వినేవారికి అక్కడికి ఎంత త్వరగా సాధ్యపడినచో అంత త్వరగా ఆ తోటకు చేరుకోవాలనిపిస్తుంది. అదే విధముగా ఖుర్ఆన్ షరీఫ్ యొక్క విశిష్టతలను, మహత్యములను అంతే సౌందర్యవంతముగా, ప్రభావ వంతమైన పదాలలో పేర్కొన్నచో మనస్సులు ఎంతో ఉత్సాహంతో ఆ గ్రంథము వైపు పరుగెత్తుతాయి. నిజానికి మనస్సును ఖుర్ఆన్‌కరీంయే సంతృప్తి పరుస్తుంది. మనస్సు యొక్క అవసరాలను కూడ ఖుర్ఆన్ కరీంయే తీరుస్తుంది.

అందుకే అల్లాహ్ తాలా హుదన్ లిల్ ముత్తఖీన్ అని పేర్కొన్నాడు. " అనగా ధర్మనిష్టాపరులకు మార్గదర్శకం చేయును. " మరొక చోట లా యమస్సుహూ ఇల్లల్ ముతహ్హరూన్ (వాఖిఅ: 80) అని పేర్కొన్నాడు." పవిత్రులుగా చేయబడిన ప్రజలు తప్ప మరెవరు కూడ ఈ గ్రంథాన్ని తాకలేరు. " దీని అర్థం కూడ హుదన్ లిల్ ముత్తఖీన్‌లోనే పేర్కొనడం జరిగింది. దీని ద్వారా స్పష్టముగా తెలియున దేమనగా ఖుర్ఆన్ కరీం యొక్క విజ్ఞానాన్ని అన్వేషించదలచినచో అందుకోసం నిష్టాపరత ఉండాలనే నిబంధన గలదు. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 424-425, ఎడిషన్1984)

కాని నేటి కాలపు ఉలమాలు నిష్టాపరత రహితముగా ఉంటూ ఈ గ్రంథపు బోధనలను వ్యతిరేకులు ఇంకా ఆరోపణలు చేయు విధముగా ప్రపంచం ముందు ప్రవేశ పెట్టుచున్నారు. కాని నేడు అహ్మదీయులమైన మన పని ఏమిటనగా మనం మనలో నిష్టాపరతను పెంచుకొని ఖుర్ఆన్ బోధనల విశిష్టతలను, తమ వాక్యములు, వ్యవహారల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పాలి. అన్ని రకాల వ్యాధులకు స్వస్థత చేకూర్చునది కూడ ఖుర్ఆన్‌యే అని కూడ ప్రపంచానికి చాటి చెప్పాలి. అల్లాహ్ తాలా మనందరిని నిష్టాపరులుగా మలిచి అందుకు అనుగుణముగా నడుచుకొను భాగ్యమును కల్పించుగాకా!.

చాలా విశిష్టతను కల్గిన అంశాలు ఇవి. చాలా శ్రద్ధగా వినవలెను. చాలా జాగ్రతగా అందుకు అనుగుణముగా నడుచుకోవలెను. ఖుర్ఆన్ కరీంను కూడ చాలా శ్రద్ధతో పారాయణం చేయవలెను.

ఇప్పుడు నేను దుఆల వైపు మిమ్ములను ప్రోత్సహిస్తున్నాను.

బంగ్లాదేశంలో నేటి నుండి జల్సా సాలాన కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. ఈ రోజే మొదటి రోజు. కాని అక్కడి వ్యతిరేకులు దాడి చేశారు. జల్సా ప్రాంగణంపై కూడ దాడి చేశారు. చాలా మంది గాయపడ్డారు. నా అంచనా ప్రకారం నలువైపుల నుండి ఒక్కసారిగా దాడి చేయడం వలన చాలా కొంతమంది గాయపడ్డారు. మరి కొంత మందికి చాలా తీవ్రగాయాలైనాయి. అంతేగాకుండా ఆ ప్రాంతంలో ఉన్నటు వంటి కొందరి అహ్మదీయుల ఇళ్ళకు నిప్పు పెట్టారు. ఇప్పటి వరకు అందిన సమాచారం మేరకు ఇది నివేదిక. ఎంత నష్టం వాటిల్లింది? అనే విషయం ఇంకా నిర్ధారణకు రాలేదు. అల్లాహ్ తాలా అహ్మదీయులను అన్ని రకాల దుష్టత్వముల నుండి కాపాడుగాకా!. శత్రువులను శిక్షించుగాకా!. ఇకపై వారి మార్గదర్శనం కోసం ఇక ఎలాంటి దుఆలు పని చేయవు. కావున అల్లాహుమ్మ మజ్జిఖ్‌హుం కుల్ల ముమజ్జిఖిన్ వసహ్హిఖుం తస్‌హీఖ అనే దుఆను ఎక్కువగా పఠించగలరు. వారి కోసం ఈ దుఆ మన నుండి వెలువడాలి. మనస్సు నుండి వెలువడాలి.

అదే విధముగా పాకిస్తాన్‌కు చెందిన పరిస్థితులు చక్కబడుటకు కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా అక్కడి అహ్మదీయుల పరిస్థితులను కూడ చక్కదిద్దుగాకా!.

బుకీనాఫాసూలో కూడ పరిస్థితులు భయంకరముగా ఉన్నాయి. అక్కడి వారి కోసం కూడ దుఆలు చేయండి. అదే విధముగా ద్వీపులలో ఉన్నటు వంటి అహ్మదీయుల కోసం దుఆ చేయగలరు. వారిపై చాల తప్పుడు వ్యాజ్యములను వోపడం జరిగింది. వారి కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా అహ్మదీయులందరిని కాపాడుగాకా!.

నేను ముందుగా తెల్పినట్లుగా బంగ్లాదేశంలో మీరు చింతించకండి అని అక్కడి నిర్వాహకులు మనకు భరోసనిచ్చారు. సభను నిర్వహించండి, మేము పూర్తి భద్రతను కల్పిస్తాము అని అన్నారు. కాని ఎప్పుడైతే మతతత్వ వాదులు, ఉలమాలు గుంపులు గుంపులుగా రావడం జరిగిందో అప్పుడు వారిని సహాయం కోసం పిలువగా వారు తమాశ చూస్తూ నిలబడ్డారు. ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఏది ఏమైనప్పటికి అల్లాహ్ తాలా వైపు మొకరిల్లడం మన బాధ్యత. అల్లాహ్ తాలాను యాచించడం మన కర్తవ్యం. అల్లాహ్ తాలా మన సోదరులను అన్ని రకాల సమస్యల నుండి కాపాడుగాకా!.

(2వ పేజి తరువాత) ఓ అల్లాహ్! వీరిని కరుణించి వీరికి మార్గదర్శనము ప్రసాదించుము. వాస్తవమేమనగా ప్రేమనురాగము మానవునిలో యున్నప్పుడు అతని రూపు రేఖలు మారిపోవును. అతని మాటలో ప్రభావము ఏర్పడును. అతని ముఖ కాంతి కిరణాలు ప్రజలను ఆకర్షించును." హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లనిరి. "నాకింకా గుర్తున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలములో వేలాది మంది (ఇక్కడికి) ఖాదియాన్ వచ్చినారు. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను చూచినప్పుడు ఈ ముఖము అసత్యులది కాదని అనిరి. వారు వారి నోట ఒక్క అక్షరము కూడ వినకుండానే విశ్వసించిరి". (అల్లాహ్ తాలా కె రాస్తేమేం తకాలీఫ్-అన్వారుల్ ఉలూమ్ సంపుటి 13 పుట 96)

ఈ ఉదాహరణలు నేడు కూడ మనకు కనిపించుచున్నవి. మేము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చిత్రమును చూచి ఇది అసత్యుల ముఖము కాజాలదని బైఅత్ చేసినామని నాకు అనేక ఉత్తరములు వచ్చుచుండును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనేవారని మరల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు ప్రస్తావించిరి. మన జమాఅత్‌లో మూడు రకాల ప్రజలు చేరినారు. ఇట్లనిరి. "నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అనేక సార్లు విన్నాను. వారిట్లనేవారు. మన జమాఅత్‌లో మూడు రకాల ప్రజలున్నారు. మొదటి రకము ఏమనగా నా ప్రకటనను అర్థము చేసుకొని, గమనించి అహ్మదీయులైనారు". (ఆ కాలములో ఇస్లాం స్థితి చాలా చెడిపోయి యుండెను. ముస్లిముల ఐక్యత పూర్తిగా విచ్ఛిన్నమై యుండెను. అందుకే వివిధ రకముల వ్యక్తిత్వములు ఏర్పడెను. ఆ వివిధ రకముల వ్యక్తిత్వములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటనను విని, జమాఅత్ సిద్ధమగుచు చూచి, స్వీకరించిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారి స్థితులను వివరించుచున్నారు. వారు మూడు రకాలు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మొదటి రకము వారి గురించి ఇట్లంటున్నారు.) వీరు నా ప్రకటను అర్థము చేసుకొని ఆలోచించి అహ్మదీయులైనారు. "నా అవతరణ ఉద్దేశమేమిటో వారికి తెలుసు. గతములో సందేశహరుల జమాఅత్‌లు ఏ విధముగా త్యాగములు చేసినవో మనము కూడ త్యాగములు చేయవలెనని వారికి తెలుసు.

కాని మరొక రకము ఏమనగా వారు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారి వలన మాత్రమే మన జమాఅత్‌లో చేరినారు". (వారికి అవతరణ ఉద్దేశము తెలియదు. కాని వారు హజ్రత్ మౌల్వీ నూరుద్దీన్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించినారని మాత్రమే బైఅత్ చేసినారు. ఇట్లనిరి) "వారు వారి ఉపాధ్యాయులుగా యుండిరి. వారిని గౌరవనీయ, వివేకులుగా భావించేవారు. మౌల్వీ గారు అహ్మదీ అయినందున రండి మనము కూడ అహ్మదీలగుదామని వారనిరి. మన సంస్థతో వారి బంధము మౌల్వీ గారి వలన ఏర్పడినది. సంస్థ వివేకము, ఉద్దేశమును వారు అర్థము చేసుకోలేదు.

వీరు కాక మరో మూడో రకమైన వర్గము కొందరు యువకులది. వారి హృదయములో ధార్మికంగా కాక పోయినా జాతీయంగా ఇస్లాం బాధ యుండెను. (అనగా ధార్మికంగా ఎలాంటి బాధ లేకుండెను. కాని ముస్లిముల స్థితి చూచి ఒక వర్గము, సంస్థ యుండవలెనని కోరిరి. కనుక ఇటువంటి వారు కూడ జమాఅత్‌లో ప్రవేశించిరి. కాని ధర్మముపై అధిక శ్రద్ధ గలదని తర్వాత వారు చూచినప్పుడు వారిలోని అనేకులు వివిధ సమయములలో విడిపోయిరి. ద్వితీయ ఖిలాఫత్ సమయములో కూడ వారిలోని అనేకులు విడిపోయిరి.

నేడు కూడ ముస్లిములలో నుండి నవయువకులు ఉద్రేకము కలిగి యున్నారు. తప్పుడు మార్గములో ఉగ్రవాద సంస్థలలో చేరి కేవలము ముస్లిముల జాతీయ గుర్తింపు కొరకు జాతీయంగా మన కొరకు ఒక సంస్థ, ఒక వర్గము యుండవలెనని వారు భావింతురు. కాని వారికి ధార్మికంగా ఏమియును తెలియదు. ఇరాక్, సీరియా నుండి అందుచున్న నివేదికలలో ఇట్లుండును. వారి అనేక కార్యముల గురించి ఇవి ఖుర్ఆన్, హదీసు ప్రకారము లేవని అడిగినచో మాకీ విషయము తెలియదని వారందురు. (తదుపరి సంచికలో)



بسم اللہ الرحمن الرحیم

**అల్లాహ్ వైపు ఆహ్వానితుని వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చరితము**

అనువాదం : అల్లాహ్‌వైపు ఆహ్వానించు, సత్కార్యములు చేయువానికంటే ఉత్తముడు ఎవడు కలడు ? మరియు నేను విధేయులలోని వాడనని అనును. మంచి, చెడు సమానము కాలేవు. నీవు చెడుకు ఉన్నత ప్రవర్తనతో సమాధానమునిమ్ము. తద్వారా ఆ వ్యక్తి, మీ మధ్య గల శత్రుత్వం మాయమై స్నేహితునిగా మారును.
(హామీమ్ సజ్దాహ్ 34-36)

(బాధింపబడిననూ) ఈ విధమైన ప్రవర్తన సహన శీలురకు, దైవ కారుణ్యాన్ని పొందిన వారికే ఇది సాధ్యమగును.

అనగా ! నేడు ప్రతీ ఒక్కరిని ఆహ్వానించుటయే మన కార్యము. కావున సత్ స్వభావము కలవారే మోక్షమును పొందును.

గౌరవనీయులైన సభాధ్యక్షులు, శ్రోతలారా ! నేటి ఈ మహాసభలో నా ఉపన్యాస శీర్షిక ఏమనగా "అల్లాహ్‌వైపు ఆహ్వానితుని వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) చరితము"

అల్లాహ్ తాలా ప్రవక్తలను ప్రపంచములో దైవ ఏకత్వ స్థాపనకే అవతరింపజేయును. వారందరూ ప్రజలను ఒకే ఆరాధకునివైపు ఆహ్వానించి మీ దైవం ఒకే దైవమని, ఆయననే ఆరాధించి, ఆయన శక్తులను విశ్వసించమని బోధిస్తారు. మన యజమాని, మార్గదర్శి హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స.అ.స) ఏ స్ఫూర్తి, అంకితభావం, చిత్తశుద్ధితో అల్లాహ్ వైపు ఆహ్వాన మహోన్నత కార్యాన్ని నిర్వర్తించినారు. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స.అ.స) సత్యప్రేమి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఈ మహోన్నత లక్ష్యాన్ని పూరించుటకే అవతరించిరి. వారు కూడా తమ యజమాని (స) వలె అల్లాహ్ వైపు ఆహ్వాన కార్యాన్ని అద్భుతంగా నెరవేర్చినారు. ఈ కార్యములలోనే తమ జీవితపు చరమాంకం వరకు నిమగ్నమైయున్నారు. తమ రచనల ఉపన్యాసాల, ఉపదేశాల ద్వారా సత్య దైవ విజ్ఞానపు నదిని ప్రవహింపచేసి దైవ ప్రాణులను బహుదైవారాధన, పాపము నుండి విముక్తుల్ని చేసి, సత్య విశ్వాస నిధిని ఇచ్చినారు. మరియు దైవాజ్ఞతో ఈ కార్యాన్ని పరిపూర్ణంగా నిర్వర్తించు మహోన్నతమైన జమాత్‌ను స్థాపించిరి. అల్లాహ్‌వైపు ఆహ్వానించుటయే దీని ముఖ్య విధి.

వారి అవతరణ సమయంలో ప్రపంచము "జహరల్ ఫసాది ఫిల్‌బర్రి వల్ బహర్" అను దృశ్యమును చూపుతున్నది. ఇస్లాం నావ నడి సముద్రములో చిక్కుకుని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. ఈ పరిస్థితుల్లో ఇస్లాం దీన స్థితిని గూర్చి వారి ఆవేదనను ఈ క్రింది పద్యముతో అర్థము చేసుకోవచ్చును.

ఆ ఆవేదన, కలతలే వారిని ఇస్లాం విజయానికై రాత్రులలో అల్లాహ్ ఆస్థానములో మొకరిల్లుటకు ప్రేరేపించెను.

అనగా ! నేను ముహమ్మద్ (స.అ.స) ధర్మ దీన స్థితిని చూడలేను. ఓ నా పరిపాలకుడా నన్ను విజయుడ్ని, సఫలీకృతుడిని చేయుము. ఈ ఆవేదనావస్థలోనే వారు అల్లాహ్‌తో దుఆలు చేయుచూ ప్రచారపు మహోన్నత కార్యాన్ని ప్రారంభించి జీవిత చరమాంకం వరకు కొనసాగించిరి. ఈ ప్రపంచానికి ఆశావహ జీవితాన్ని తెలుపుతూ ఇట్లు సెలవిచ్చిరి : "ఖుదా తాలా ప్రపంచాన్ని ఈ యుగములో అంధకారములో చూచి, సోమరితనం, అవిశ్వాసం, బహుదైవారాధనలో మునిగియుండుటను గమనించి, విశ్వాసము, సత్యము, దైవభీతి, ఉన్నత ప్రవర్తన అంతమగుటను గమనించి నన్ను పంపెను. ఆయన మరలా ప్రపంచములో విజ్ఞాన, ఆచరణ, నైతిక, విశ్వాస సత్యాన్ని స్థాపించుటకై నన్ను అవతరింపజేసెను".

మరలా ఇట్లు తెలిపిరి : "అల్లాహ్ తాలా భూమిపై వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న యూరప్ లేదా ఆసియా పవిత్ర స్వభావము గల ఆత్మలన్నిటిని ఏకత్వ వాదంవైపు పిలిచి తన దాసులను ఒకే ధర్మముపై ఏకం చేయదలిచాడు".

కావున వారు (అ) దైవాజ్ఞతో మార్గభ్రష్టులందరినీ ఏకత్వ ఆస్థానమువైపు ఆహ్వానించిరి. ఈ విషయాన్నే తమరు ఇట్లు తెలిపిరి : "నా సానుభూతికి ముఖ్యోద్దేశం ఏమనగా - నేను ఒక బంగారు గని పొందినాను. నాకు వజ్రముల నిధి జాడ తెలిసినది. అదృష్టవశాత్తు ఆ నిధిలో నాకు ఒక ప్రకాశపు, అమూల్యమైన వైఢూర్యము లభించింది. అది ఎంతటి అమూల్యమైనదనగా దానిని నా ఈ ప్రపంచ సహోదరులందరికీ పంచిననూ ప్రపంచములో నేడు ఎవరి వద్దనైతే అత్యధిక బంగారము కలదో వానికంటే కూడా వీరు ధనికులగుదురు. ఆ వైఢూర్యము ఏమిటి ? సత్యదైవం. ఇంత గొప్ప నిధిని పొందిన నేను నా సహోదరులను దీని నుండి దూరముంచుట భావ్యమేనా ? వీరి అంధకారము, విపత్కర పరిస్థితిపై నా ప్రాణం ఆవేదన చెందుతున్నది. ఆకాశ ధనముతో వీరి ఇల్లు నిండాలని నేను ఆకాంక్షిస్తున్నాను. మరియు సత్యము, విశ్వసనీయత ఆభరణాలతో వీరి ఒడులు పూరింపబడాలని తలుస్తున్నాను. ప్రతీ ప్రాణి తన తోటి ప్రాణుల పట్ల సానుభూతిని కలిగియుండును. కావున అల్లాహ్ వైపు ఆహ్వానించువారు ప్రాణుల పట్ల అత్యధికమైన సానుభూతిని కనబర్చుట సాధరణమే. అందుకే నేను మానవులను అత్యధికంగా ప్రేమిస్తున్నాను" (అర్బయీన్ నెం.1)

ఇంకనూ ఇట్లు తెలిపిరి : "తనకంటూ ఒక దైవం కలడని తెలుసుకోని మానవుడు ఎంతటి దురదృష్టవంతుడు. ఆయనే సర్వాధికారి. మన ఖుదాయే మన స్వర్గము. మన అత్యున్నత అనుభూతులన్నీ ఆయనలోనే కలవు. ఎందుకనగా మేము ఆయనను దర్శించినాము. ప్రతీ సౌందర్యాన్ని ఆయనలోనే పొందినాము. ఈ ధనాన్ని సంపాదించుటకు జీవితాన్నే వెచ్చించవలసి వస్తున్నది. ఈ మాణిక్యము కొనదగినదే. అయితే తనను తానే కోల్పోవలసి వచ్చును. ఓ దీనులారా ! మీరీ చెలిమెను చేరండి. అది మీ దాహాన్ని తీరుస్తుంది. ఇది జీవనపు చెలిమా ? మిమ్ము రక్షిస్తుంది. నేనేం చేయను. ఈ శుభవార్తను ఎట్లు మీ హృదయాలలో నిలపను ? ప్రజలు వినుటకు ఏ ఢంకా మోగించి ఇదిగో ఈయనే మీ దేవుడని తెలుపను ? వీరి చెవులు వినుటకు ఏ మందుతో వైద్యము చేయను ?" (రూహానీ ఖజాయిన్ సంపుటి 19, కిష్తీనూహ్ పుట 21, 22).

హుజూర్ (అ.స) ఇస్లాంలోకి వైభవంగా ఆహ్వానిస్తూ ఇట్లు తెలిపిరి :- "నా చేతిలో ఒక జ్యోతి కలదు. నా వద్దకు వచ్చు వ్యక్తి తప్పక ఆ జ్యోతి నుండి లాభాన్ని పొందును. ఎవరైతే సందేహం, సంశయంతో దూరంగా వెళతారో వారు అంధకారంలో పడవేయబడతారు. నేను ఈ కాలపు ఆశ్రయ స్థానాన్ని. నన్ను చేరువారు దొంగల, దోపిడీదారుల, క్రూర మృగాలతో రక్షింపబడతారు. కానీ నా ఆశ్రయం నుండి దూరముండువారికి ప్రతీచోట మరణం పొంచి ఉంది. వారి శవాలకు కూడా రక్షణ లేదు"
(రూహానీ ఖజాయిన్ సంపుటి 3, ఫతహ్ ఇస్లామ్ పుట 34)

అనగా ! స్వచ్ఛత, సత్యముతో నావైపు వచ్చుటలోనే మీకు రక్షణ కలదు. అన్ని వైపులా క్రూరమృగాలే కలవు. నేను మాత్రమే ఆశ్రయ స్థానాన్ని.

శ్రోతలారా ! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)కు అల్లాహ్ వైపు ఆహ్వాన కార్య ప్రయాసను అంచనా వేయుట సాధ్యము కాదు. వారి ప్రతి అణువులోనూ ప్రచారము ఉత్సాహము కలదు. ఇది వారి ప్రతి అక్షర, జీవిత ప్రతి అణువులోను కన్పించును.

వారి (అ) పెద్ద కుమారుడు మీర్జా సుల్తాన్ అహ్మద్ ఇట్లు పేర్కొనిరి : "హజ్రత్ (అ)కు బహు దైవారాధనకు వ్యతిరేకంగా గల ఉత్సాహాన్ని ఒకవైపు మరియు ప్రపంచమంతటి ఉత్సాహాన్ని ఒకవైపు ఉంచి తూకము వేసినచో హజ్రత్ (అ.స) గారి ఉత్సాహమే హెచ్చుగా ఉండును.
(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 114, 115)

మరోచోట ఆవేదనతో హుజూర్ (అ) ఇలా తెలిపిరి : "మా వశమునున్నచో అల్లాహ్ సత్య ధర్మాన్ని వ్యాపింపజేయుటకై ఫకీరుల వలె ప్రతీ ఇల్లు తిరిగి ప్రపంచంలో వ్యాపించిన, వినాశనకర బహు దైవారాధన, అవిశ్వాసం నుండి ప్రజలను రక్షించెదము. అల్లాహ్ తాలా నాకు ఆంగ్ల భాషనే నేర్పినచో నేను స్వయంగా వెళ్ళి ప్రచారం చేస్తూ దానిలోనే జీవితాంతం నిమగ్నమగుదును"
(మల్‌ఫుజాత్ సంపుటి 3, పుట 291, 292)

నా ఉపన్యాసపు ప్రారంభంలో పఠించిన ఆయత్ వెలుగులో సయ్యద్‌నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) పవిత్ర జీవితాన్ని పరిశీలించినచో వారు జాతి, ధర్మం, తెగల తారతమ్యం లేకుండా ప్రతీ ధర్మ వాసులకు సర్వ జాతులకు ప్రచారం చేసి సత్ సందేశాన్ని స్పష్టంగా చేరవేసినారని తెలుస్తుంది. మరియు వారు అత్యంత ప్రేమాభిమానంతో వివేక విజ్ఞానంతో సహనము ఓర్పుతో ప్రతి విరోధికి సమాధానమునిచ్చారు. కావున సందర్భోచితముగా వారి పవిత్ర జీవితం ఆధారంగా అల్లాహ్ వైపు ఆహ్వాన కార్యముల సంఘటనలను ప్రవేశపెట్టెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) 1891లో లుధియానాలో ఉండగా అక్కడ

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

తీవ్రమైన వ్యతిరేకత ఉండేది. ఈ విపత్కర పరిస్థితుల్లోనూ దైవదూతలు సత్ స్వభావులను దైవ నియమితుని జమాత్‌లోకి తీసుకొస్తుండిరి. ఆ సమయములో అహ్మదియేతరులు మౌల్వీ గులామ్ నబీ సాహెబ్ అను ప్రముఖ పండితున్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)తో చర్చించుటకై పోటీగా నిలిపిరి. మౌల్వీ సాహెబ్ లోపలికి వెళ్ళి "తవఫ్ఫా" భాగంపై చర్చిస్తుండగానే వారి ఆలోచనలో అద్భుతమైన మార్పు వచ్చింది. శత్రువు ప్రాణ మిత్రుడైనాడు. కాని బయట వేలమంది ఇక మీర్జా పట్టుబడ్డాడని "తౌబాహ్" చేయవలసినదేనని సంతోషముతో నిరీక్షిస్తున్నారు. కానీ మౌల్వీ సాహెబ్ బయటకు ఇలా తన సందేశాన్ని పంపిరి: "నేను సత్యాన్ని గ్రహించినాను. మీతో నాకు సంబంధము లేదు. ఒకవేళ మీరు రక్షింపబడాలన్నచో ఈ ఇమామ్‌ను విశ్వసించి విధేయులు కండి .... ఈ గులామ్ నబీ (ప్రవక్త విధేయుడు) వీరిని ఎట్లు వదలగలడు ? వీరే మసీహ్ మౌవూద్ మరియు ఇమామ్ మెహ్దీ"

(తజ్కిరతుల్ మహ్దీ మొఅల్లిఫ్ పీర్ సిరాజుల్ హక్ నోమానీ (ర) పుట 138, 139)

హజ్రత్ యాకూబ్ ఆలీ సాహెబ్ ఇర్ఫానీ (ర) తన పుస్తకం హయాత్ అహ్మద్‌లో ఇట్లు పేర్కొనిరి : "హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స), లాలా మలావామిల్‌ల సంభాషణ, సమావేశాలలో ఇస్లాం ప్రచారమే ముఖ్య ఎజెండాగా ఉండేది. వారు (అ) తన మొట్టమొదటి పరిచయంలోనే ఇస్లాం ప్రచారాన్ని ప్రారంభించిరి. లాలా మలావామిల్ ఇలా తెలిపిరి : ముసల్మానులు ఇషా నమాజ్‌కు ముందు ఎవరికైనా ఇస్లాం ప్రచారం చేయుట విధియోమోనని నేను భావించాను. ఎందుకనగా మీర్జా సాహెబ్ నమాజ్‌కు ముందు ఈ విధిని తప్పనిసరిగా చేసేవారు".

(హయాత్ అహ్మద్ అజ్‌యాకూబ్ అలీ ఇర్ఫానీ (ర) సంపుటి 1, భాగం 2, పుట 149).

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పత్రికలలో వ్యాసాల ప్రచురణ, పద్య రచనల, ఉత్తరాల, ప్రకటనల ద్వారా మరియు 80కి పైగా పుస్తక రచనల ద్వారా అల్లాహ్ వైపు ఆహ్వాన అద్భుత కార్యాన్ని నిర్వర్తించినారు.

హజ్రత్ ముఫ్తీ ముహమ్మద్ సాదిక్ సాహెబ్ (ర.జి) ఇలా తెలిపిరి. "వేసవి కాలంలో ఒకసారి హజ్రత్ (అ) సాహెబ్ గారి గదిలో కొందరు యువకులు ఉండగా శ్రీ॥శే॥ మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ (ర.జి) గదిలో చాలా వేడిగా ఉంది. ఫ్యాన్ పెట్టాలని విన్నవించారు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఇలా తెలిపిరి : ఫ్యాన్ పెట్టించవచ్చు. కానీ చల్లని గాలి వల్ల నిద్రలోకి జారుకున్నచో ఈ వ్యాసం ఎలా పూర్తవుతుంది.

అనగా ! కష్టనష్టాలలోనూ, సుఖదుఖాలలోనూ ఇస్లాం ఆహ్వాన కార్యము ఆగరాదు.

శ్రోతలారా ! ప్రపంచమంతా ఇస్లాం ప్రచారం చేయాలని, ఈ దేశంలోనూ ఏకత్వ వాద ప్రచురణ జరగాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) హృదయపూర్వకంగా కాంక్షించారు. హజ్రత్ ముఫ్తీ ముహమ్మద్ సాదిక్ సాహెబ్ (ర.జి) ఇలా పేర్కొన్నారు : ఒకమారు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)తో ఒక గదిలో ఉండగా హుజూర్ ఒక పుస్తక రచనలో నిమగ్నమై ఉన్నారు. అప్పుడు ఒక వ్యక్తి గట్టిగా తలుపును తట్టినాడు. వారు (అ) నాతో ఎవరో, ఎందుకు వచ్చారో కనుక్కోమన్నారు. నేను తలుపు తెరవగానే తలుపు తట్టువారు మౌల్వీ సయ్యద్ అహసన్ అమ్రోహి పంపినారని, తాను ఈ రోజు ఒక అహ్మదియ్యేతర మౌల్వీని వాదనలో ఓడించానను శుభవార్తను హుజూర్‌కు అందించుటకు పంపినారని తెలిపిరి. హజ్రత్ ముఫ్తీ సాహెబ్ ఈ విషయాన్ని హుజూర్‌కు విన్నవించగా వారు నవ్వుతు ఇలా అన్నారు. వారి తలుపు తట్టు విధానం, విజయ ప్రకటనతో యూరప్ అంతా ముసల్మాను అయినదా అని నేను భావించితిని.

అమెరికాలో వారి హయాంలోనే అలెగ్జాండర్ రసెల్ వెబ్ సాహెబ్ మొట్టమొదట ఇస్లాం స్వీకరించిరి. అనంతరం ఇస్లాం శత్రువు అలెగ్జాండర్ డూయి, అతని సంస్థ వినాశన సంకేతం నవ ప్రపంచానికి వీరిని సుపరిచితులను చేసింది. హుజూర్ రచనల ఆంగ్ల అనువాదం రివ్యూయు ఆఫ్ రిలిజన్స్ ద్వారా వారి జీవితములోనే తూర్పు, పడమర దేశాలకు అందినాయి. వీటి పట్ల ప్రపంచ మేధావులు, వివేకవంతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రష్యా సంస్కర్త కౌంట్ టాల్‌స్టాయ్ 29 జూన్, 1903లో ఒక పుస్తకం వ్రాసిరి. అందులో వీరి వ్యాసాలలో అద్భుతమైన సత్యాధారిత ఆలోచనలు వ్యక్తం చేయబడ్డాయి అని అంగీకరించిరి.

1893లో సయ్యద్‌నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) దైవ వాణి సహాయంతో స్పష్టమైన అరబీలో "అత్తబ్లీఘ్" అను ఉత్తరం వ్రాసిరి. దీని ద్వారా భారతదేశము, అరబ్, ఇరాన్, టర్కీ మిసర్ మరియు ఇతర దేశాల గురువత్వము, పీఠాధిపతులు, తపస్వీలకు, సూఫీలకు, మఠాధిపతులకు సత్ సందేశాన్ని పంపినారు. అత్తబ్లీఘ్‌ను గూర్చి ఒక అరబ్ పండితులు ఇలా అన్నారు. దీనిని చదివి పొందిన అనుభూతి వల్ల తలక్రిందులుగానే ఖాదియాన్ రావాలనుకున్నాను. ప్రముఖ పండితుడు సయ్యద్ ముహమ్మద్ షామీ దీనిని చదవగానే ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణము ఇటువంటి వాక్యములు అరబ్ వారు వ్రాయలేరు. వారు తుదకు దీని ప్రభావంతోనే బైఅత్ చేసినారు.

వారు (అ) అల్లాహ్ వద్దకు హృదయభారం, ఆవేదనతో పిలుచుట వల్ల పవిత్ర ఆత్మలు వారి వద్దకు లాక్కు రాబడ్డాయి. చెట్టు తన ఫలాలతో గుర్తించబడుతుంది. ప్రచార ప్రయత్నం వల్ల వారికి అల్లాహ్ తాలా ఈ ముఖ్య విధిని నిర్వర్తించుటకై తమ సర్వస్వాన్ని త్యాగం చేస్తూ తుదకు ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడని త్యాగధనులను ప్రసాదించినాడు. కాబూల్ భూమిపై హజ్రత్ సాహెబ్జాదాహ్ అబ్దుల్ లతీఫ్ (ర.జి) గారి గొప్ప సహనం, వీరత్వంతో తన రక్తాన్నిచ్చి విశ్వసనీయతను ప్రదర్శించినారు.

హజ్రత్ హాఫిజ్ మౌల్వీ నూరుద్దీన్ భేర్వీ (ర.జి) హుజూర్ (అ) గారు ఇలా వ్రాసిరి. "మీరు అనుమతించినచో నేను ఉద్యోగానికి రాజీనామా చేసి రాత్రింబవళ్ళు మీ సేవలోనే ఉంటాను. లేదా మీరాజ్ఞాపించినచో ఈ బంధాన్ని తెంచుకుని ప్రజలను సత్య ధర్మంవైపు ఆహ్వానించుటకు ప్రపంచంలో తిరుగుతూ ఆ మార్గములోనే నా ప్రాణాన్ని సైతం ఇచ్చెదను.

(ఫతహ్ ఇస్లాం పేజీ నెం.36)

అల్లాహ్ తాలా అనుగ్రహాలను ప్రస్తావిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఇలా తెలిపిరి. "నేను చిరు విత్తనములా నాటబడినాను. తర్వాత వేల కాళ్ళ క్రింద నలుపబడ్డాను. జడిగాల్పులు, తుఫానులు వచ్చినాయి. ఒక వరదలా నా ఈ చిరు విత్తనాన్ని నాశనం చేయుటకు వచ్చిననూ ఈ ఆపదలన్నిటి నుండి నేను రక్షింపబడతానని ఎవరు భావిస్తారు. అల్లాహ్ దయ వలన ఈ విత్తనం వృథా కాలేదు. పెరిగి పెద్దదై నేడు ఒక మహా వృక్షమైనది. దీని క్రింద లక్షలమంది సేద తీరుతున్నారు.

అల్లాహ్ దయవల్ల నేడు 206 దేశాలలో ఈ వృక్షపు శాఖలు విస్తరించినాయి.

అనగా ! ప్రజలారా ఇక ఈ తోటలోనే సుఖము, సౌఖ్యము కలదు. యుద్ధభూమిలోని సైనికులవలే త్వరగా వచ్చు సమయం ఇది.

సయ్యద్‌నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)కు అల్లాహ్ వైపు ఆహ్వాన రంగములో లభించిన విజయాన్ని ప్రస్తావిస్తూ సయ్యద్‌నా ముస్లిహ్ మౌవూద్ (ర.జి) దావతుల్ అమీర్ అను తన పుస్తకం 256 పుటలో ఇలా పేర్కొన్నారు. "తుదకు అల్లాహ్ తాలా అన్నదే జరిగింది. ఒంటరిగా ఒక వ్యక్తి తన ప్రాంగణంలో అటూఇటూ కదులుతూ దైవవాణులు వ్రాస్తూ ప్రపంచమంతా తనను స్వీకరించునని ప్రకటించినాడు. కానీ ఆ సమయములో ఆయన ఆ ప్రాంతం వారికే తెలియదు .... అల్లాహ్ తాలా సహాయ సహకారాలతో లేచిన మేఘాలవలే గర్జించి ఆకాశమంతా వ్యాపించి అవి భారతదేశం, ఆఫ్ఘనిస్తాన్, అరబ్, మిసర్, బుకారాలలోనూ కురిసాయి. తూర్పు ఆఫ్రికా, మారిషస్ దీవులు, దక్షిణాఫ్రికా, ఉత్తర అమెరికా దేశాలైన నైజీరియా, కోల్డ్ ఘోష్, సెరాల్యూన్‌లలోనూ కురిసాయి. అది ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మరియు జర్మనీ ఇంకా రష్యాకు చెందిన ప్రాంతాలను సైతం జలమయం చేసింది. అమెరికాలోనూ ఫలాలనిచ్చింది. నేడు మసీహ్ మౌవూద్ జమాత్ లేని ఖండమేదీ ప్రపంచంలో లేదు. మరియు ఏ ధర్మాన్ని కూడా వదలకుండా తన భాగాన్ని తీసుకున్నది. క్రైస్తవులు, హిందువులు, పారసీయులు, సిక్కులు, యూదులు సమస్త జాతుల వారు వారిని విశ్వసించినారు. ఇది అల్లాహ్ తాలా వాక్కు కానిచో ముందే ప్రకటించినట్లు ఎలా సాధ్యమయ్యింది ? యూరప్, అమెరికా ఇంతకుముందు ఇస్లాంను తినేవి. కానీ మసీహ్ మౌవూద్ (అ.స) ద్వారా ఇప్పుడు ఇస్లాం వీరిని తినుటకు విచిత్రము .... ఇతర వర్గాల చేతిలో అపజయంపై అపజయం చూస్తూన్న ఇస్లాం ఇప్పుడు మసీహ్ మౌవూద్ (అ.స) దుఆలతో శత్రువును ప్రతీ రంగములోనూ ఓడించి అభివృద్ధి చెందుతున్నది.

అనగా ! సత్యము వైపు ఆహ్వానించుటకు ఆకాశముపై ఒక ఉత్సాహము కలదు. మరియు సత్ స్వభావులపై దైవదూతల అవతరణ జరుగుతున్నది.

శ్రోతలారా ! ఖుదా తాలా నుండి వచ్చువారిని తీవ్రముగా వ్యతిరేకించుట ప్రపంచ సాంప్రదాయము. వీరి (అ) తోనూ అలాగే జరిగింది. కానీ తన విధిని నిర్వర్తించుటలో ఎన్నడూ ఆగిపోలేదు. అలసిపోలేదు. వీరు అత్యంత కఠిన పరిస్థితులలోనూ అనితర సాధ్యమైన సహనము, స్థిరత్వాన్ని ప్రదర్శిస్తూ అల్లాహ్ వైపు ఆహ్వాన పవిత్ర కార్యాన్ని నెరవేర్చినారు.

వారు 27, ఏప్రిల్, 1908లో లాహోర్ విచ్చేసి ఉపదేశము, ఉపన్యాసాలను ప్రారంభించినారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ అయస్కాంతమువైపు ఇనుము ఆకర్షించబడినట్లు ప్రజలు లాక్కురాబడ్డారు. ఈ దృష్యాన్ని మౌల్వీలు సహించలేక పోయేవారు. హజ్రత్ మౌల్వీ అబ్దుర్రహ్మాన్ ఖాజి (ర.జి) ఇలా పేర్కొన్నారు. "(మౌల్వీలు) సహించలేనంతగా దూషించి మనసులు గాయపరిచేవారు. గత్యంతరం లేక హజ్రత్ గారికి కొందరు స్నేహితులు తమ బాధను వ్యక్తంచేయగా హుజూర్ గారు "గాలియా సున్‌కే దుఆదో పాకే దుఖ్ ఆరామ్ దో" అని ఉపదేశించిరి".

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 15 JUN 2023 Issue No. 24.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

"సహనము వహించుము వారి దూషణలను లక్ష్యపెట్టకుము. సహనానికి పుణ్యము కలదు. ముఖము త్రిప్పుకుని, చెవులు మూసుకుని విచ్చేయుము. హుజూర్ గారు ఈ ఉపదేశం శుభ ఫలితాలను తీయని ఫలాలను అందించినది. తీవ్ర వ్యతిరేకతలోనూ సత్ స్వభావము, పవిత్ర అంతరము గల మానవులు ఆ కాలంలో బైఅత్ చేసినారు. వారి పేర్లను మా పత్రికలో ప్రచురించుటకు స్థానమే లేకపోయింది'.

(సిరతుల్ మెహ్దీ సంపుటి 2, తత్మా పుటలు 388, 389)

శ్రోతలారా ! అల్లాహ్‌వైపు ఆహ్వాన విశాల మైదానములో తీవ్ర ఆటంకాల, కఠిన వ్యతిరేకతలోనూ శత్రువుకు ప్రేమాభిమానాలతో మొదలుతూ ప్రతీ చెడుకు మంచితో సమాధానమునిచ్చుట వారి స్వభావంలో భాగమై ఉండెను. ఈ విషయాన్ని వారి వ్యతిరేకులు సైతం అంగీకరించారు. ఇక్కడ వ్యతిరేకుల కొన్ని విమర్శలను ప్రవేశపెట్టెను.

ఒక క్రైస్తవ రచయిత హెచ్.ఎ.వాల్టర్ ఇట్లు వ్రాసిరి : "మీర్జా సాహెబ్ బేధాభిప్రాయ ప్రకటన, వ్యతిరేకుల తీవ్ర వ్యతిరేకత, పరిహాసంలో చూపిన సాహసం ఖచ్చితంగా ప్రసంశనీయము". (ఆంగ్ల రిసాలా అహ్మదియ్య మూమెంట్).

వారి మరణముపై ఆర్యుల పత్రిక ఎడిటర్ ఇట్లు వ్రాసిరి : "వేల వ్యతిరేకతలలోనూ తడబడక మీర్జా సాహెబ్ తన తుది శ్వాస వరకు లక్ష్య సాధనలో నిమగ్నమైయున్నారు"

(రిసాలా లాహోర్ నూర్)

ఆర్యులను నిస్సందేహంగా సత్య ధర్మము వైపు ఆహ్వానించుటకు వారు తీవ్రంగా కృషి చేసినారు. ఆర్య సమాజాన్ని 1875 ముంబైలో స్వామి దయానంద సరస్వతి స్థాపించిరి. ఇతర వ్యతిరేకుల వలె వీరు ఇస్లాంను తీవ్రంగా వ్యతిరేకించి, హిందువులలో ముసల్మానుల పట్ల విద్వేషాన్ని రగిల్చి ప్రపంచమంతా ప్రాచుర్యం పొందదలచినారు.

ఆర్య సమాజానికి పోటీగా వారు (అ) ఖుర్‌ఆన్ మజీద్ స్పష్టమైన నిదర్శనాలను చూపి ఇస్లాం సేవా హక్కును నెరవేర్చినారు. సయ్యద్‌నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) నిదర్శనాలు, సంకేతాలతో చర్చలు జరిపి బహుమాన సవాళ్ళతో ప్రచురణ, రచనతో "సుర్మ చష్మ ఆర్య" "నసీమ్ దావత్" మరియు "ఖాదియాన్ కే ఆర్య ఔర్ హమ్" ద్వారా ఆర్యులకు ప్రచారం చేసిరి.

వారి ఈ కృషిని గౌరవిస్తూ వకీల్ వార్తా పత్రిక ఎడిటర్ ఇట్లు వ్రాసిరి : "ఆర్య సమాజానికి పోటీగా వీరి రచనలతో ఒక విషయము స్పష్టమవుతున్నది ఏమనగా భవిష్యత్తులో మేము ఎంత దృఢ నివారణ చర్యలు చేపట్టినప్పటికీ ఈ రచనలను విస్మరించలేము".

శ్రోతలారా ! 1862 ఇంగ్లాండ్ ప్రధాని లార్డ్ పామర్‌స్టన్ ఒకసారి ఇలా అన్నారు. "మనమంతా తమ లక్ష్యాలలో ఐక్యంగా ఉన్నామని నేను భావిస్తున్నాను. క్రైస్తవ ధర్మ ప్రచారాన్ని సాధ్యమైనంతగా భారతదేశంలో వ్యాపింపచేయుట మన కర్తవ్యమే కాక లాభము కూడా కలదు. (బవాలహ్ the missions of the church missionary society and the church of England, zenana missionary society in the Punjab and Sindh. By Robert Clerk, M.A. Page No. 234-235, London, 1904).

ప్రధాని పై ప్రకటనతో ఆంగ్లేయులు భారతదేశానికి ఎందుకు వచ్చారో స్పష్టమవుతున్నది. ఈ పరిస్థితుల్లో క్రైస్తవ ధర్మంతో తీవ్రంగా పోటీపడి శిలువ ఖండన ప్రచార విధిని వారు (అ) నిర్వర్తించినారు. వారు 1846-67 మధ్య కాలంలో ఉద్యోగ నిమిత్తం సియాల్ కోట్‌లో ఉన్నారు. అక్కడ కూడా ఇస్లాం ప్రచారం పట్ల ఉత్సాహాన్ని కనబరిచిరి. ముఖ్యంగా స్కాబ్ మిషన్ పాస్టర్ బట్లర్‌తో తమరికి వాదనలు జరిగేవి.

వారు (అ.స) 20, మే 1891లో పాస్టర్‌కు పోటీగా ఒక ప్రకటనను విడుదల చేసిరి. "హజ్రత్ మసీమ్ బిన్ మర్యమ్ (అ.స) మరణించినాడని అల్లాహ్ తాలా నాకు తెలిపెను. అందుకు అనేక ఆధారాలు నా వద్ద కలవు. ఈ ప్రకటనతో పాస్టర్స్‌ను చర్చలకు ఆహ్వానించినారు. కానీ ఏ పాస్టర్ వారికి పోటీ రాలేదు.

అదేవిధంగా "అయినా కమాలాత్ ఇస్లాం" పుస్తకంలోని ఒక ఉత్తరములో విక్టోరియా రాణిని ఇస్లాంలోకి ఆహ్వానిస్తూ ఇట్లు వ్రాసిరి. ఓ భూ అధికారిణి "అస్లమీ తస్లిమీన్" అనగా ఓ రాణి ముసల్మాన్ అగుము. మీ రాజ్యము రక్షింపబడుతుంది. ఈ ఉత్తరం అందుకుని రాణి గారు తమరికి కృతజ్ఞతా ఉత్తరము వ్రాసిరి. మరియు హుజూర్‌ను తన రచనలన్నిటిని పంపవలసినదిగా కోరిరి. రాణి గారికి జీవితపు చివరి దశలో ఇస్లాం పట్ల ప్రత్యేక ప్రేమ కలిగింది. మరియు ఆమె హజ్రత్ ముహమ్మద్ (స.అ.స)ను చాలా గౌరవించేవారు.

వారి ఈ మహోన్నత కార్యముపై బహవల్‌పూర్ పూర్వ అధికారి హజ్రత్ ఖ్వాజా గులామ్ ఫరీద్ సాహెబ్ ఆఫ్ చాచడ్వా షరీఫ్ వీరిపై సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ ఇట్లు పేర్కొన్నారు. "వారు (అ) ఇస్లాం ధర్మ రక్షణకై ఎంతగా పోరాడారంటే విక్టోరియా రాణికి కూడా ఇస్లాం సందేశం పంపినారు. ఇస్లాం ఏకత్వ వాదాన్ని నిలుపుటకై వారు నిరంతరం కృషి చేసినారు"

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 476)

వారు క్రైస్తవులతో అమృత్‌సర్‌లో ఒక నిర్ణయాత్మక చర్చలు జరిపిరి. దాని సమాధానాన్ని ఇంగ్లాండ్‌లోనూ వినిపించిరి. 1894 పాస్టర్ల విశ్వ సమ్మేళనములో లార్డ్ బిషప్ ఆఫ్ గ్లోస్టర్ రియూరెండ్ చార్లెస్ ఏలీకోట్ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తూ ఇలా పేర్కొన్నారు. "ఈ నూతన ఇస్లాం వల్ల ముహమ్మద్ (స.అ.స) పూర్వ వైభవము వచ్చుచున్నది. అంతేకాదు ఈ నూతన ఇస్లాం తన విశిష్టతలో నష్ట నివారిణియే కాక ఇతరులను కూడా ముట్టడించే శక్తి కలిగి ఉన్నది. విచారమేమనగా మనలోనూ కొందరు దీనిపట్ల ఆకర్షితులవుతున్నారు.

అనగా యూరప్ వాసులు కూడా ఇటువైపు వస్తున్నారు. మృతులలోనూ సజీవుల వలె నాడి మళ్ళీ కొట్టుకుంటున్నది. వివేకవంతులు త్రిత్వానికి ఇక సెలవంటున్నారు. మరలా ఏకత్వ చెలిమికై ప్రాణమిస్తున్నారు.

శ్రోతలారా ! వీరి ఆహ్వానం ఎవరికైతే ఇప్పటికి అందలేదో లేదా వేల నిదర్శనాలు చూచి కూడా ఈ అల్లాహ్ వైపు ఆహ్వానితుడిని విశ్వసించలేదో అట్టివారిని హెచ్చరిస్తూ వారు ఇట్లు సెలవిచ్చారు. "ఓ వివేకులారా ! నా కార్యాలతో నన్ను గుర్తించుము. ఖుదా తాలా బలపరుచూ వారితో బహిర్గతమగు కార్యాలు చిహ్నాలు నాతో బహిర్గతము కానిచో నన్ను స్వీకరించకుము. కానీ అటువంటివి బహిర్గతమైనచో బుద్ధి పూర్వకముగా తమను తాము నాశనం చేసుకొనకుము. అనుమానాలు వీడుము. సంశయాన్ని వదిలివేయుము. ఎందుకనగా ఒక పవిత్రుడిని దూషించుట వలన ఆకాశము ఎరుపెక్కుటను మీరు చూచుటలేదు. మరియు దైవదూతల నుండి కనుల నుండి రక్తము కారుట మీకు కనిపించుట లేదు. ఖుదా తాలా ఆవేశం, ఆగ్రహంతో కలడు. ఇది అర్థం చేసుకొను మేథస్సు ఎక్కడ ఉంది ? సందర్భాన్ని గుర్తించు కనులు ఎక్కడ కలవు ? ఆకాశముపై ఒక ఆజ్ఞ వ్రాయబడింది. మీరు దీని పట్ల అయిష్టంతో కలరా ? ఇలా ఎందుకు చేశావని గౌరవ ప్రభువుని ప్రశ్నింతురా ? ఓ అవివేక మానవుడా ! పిడుగు ముందు నిలుచుట నీకు మంచిది కాదు. వెనక్కి రమ్ము.

(సిరాజ్ మునీర్ పుట 6, 7)

అనగా ప్రజలారా ఇటురండి. ఇక్కడే దైవకాంతిని పొందెదరు. ఇదే మీకు సంతృప్తినిచ్చునని తెలిపినాను.

చివరిగా సయ్యద్‌నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అల్‌ఖామిస్ (అ.త) గారి ఒక ఉపదేశాన్ని ప్రవేశపెట్టి నా ఈ ఉపన్యాసాన్ని ముగిస్తాను. 10, మే, 2013 ఖుత్బాలో హుజూర్ అయ్యదుల్లాహు తాలా ఇలా తెలిపిరి. "ప్రపంచాన్ని ఏకత్వ వాదంపై నిలుపుటకు ఒకే ధర్మంపై ఏకం చేయుటకు ఏఏ అంశాలు దోహదం చేస్తాయో అందులో ఒకటి ప్రచారము మరియు అల్లాహ్ తాలా సందేశం చేరవేయుట. రెండవది మన ప్రవర్తనను ఉన్నత స్థాయికి చేర్చుట. మూడవది దుఆలతో అల్లాహ్ తాలా సహాయాన్ని కోరుట. నేడు తమను తాము హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) కు చెందిన వారను ప్రతి వ్యక్తి, ప్రతీ అహ్మది ఈ విధిని అర్థం చేసుకోవాలి. తద్వారానే ఏ లక్ష్యానికైతే హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) పంపబడ్డారో దానిని అందుకోగలము" అల్లాహ్ తాలా మనలందరికి అల్లాహ్‌వైపు ఆహ్వాన మహత్తర కార్యాన్ని నిర్వర్తించు భాగ్యాన్ని ప్రసాదించుగాక! ఆమీన్ !.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz